
తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక
23వ నవ్వుల వసంతం

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాసపత్రిక ఫిబ్రవరి-2026 ₹25








వెల: 150 రూపాయలు

ప్రతులకు సంప్రదించండి-
సాహితీ ప్రచురణలు, 33-22-2, చంద్ర బిల్డింగ్స్,
సి.ఆర్. రోడ్డు, చుట్టగుంట, విజయవాడ-520 004
ఫోన్: 0866 2436643

**సంభ్రమం! ఆశ్చర్యం!! అద్భుతం!!!**

సివిల్ సర్వెంట్గా నా 35 ఏళ్ల కెరీర్లో డిప్యూటీ కలెక్టర్ నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (రెవెన్యూ) వరకు పని చేసిన ప్రతి పోస్టులోనూ నాదంటూ ఒక ముద్రవేసే ఆసక్తిని, ఆ శక్తిని, అవకాశాన్ని... ఆ శ్రీనివాసుడు ఇచ్చాడు.

అన్ని పోస్టుల కన్నా అమూల్యమైనది, దివ్యమైనదిగా నేను భావించిన తిరుమల తిరుపతి దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టు. ఆ పోస్టులో నేను సంకల్పించి, చేపట్టిన ప్రతి కార్యంలోనూ **"నాకు పరీక్షలూ ఆయనే పెట్టాడు... పరిష్కారమూ ఆయనే చూపించాడు."**

ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే 'అసాధ్యం' అని నేను ఆశ వదులుకున్న మహాకార్యాలను కూడా ఆ స్వామి ఎలా 'సుసాధ్యం' చేయించాడో... తలుచుకుంటే సంభ్రమం, ఆశ్చర్యం, అద్భుతం...!!!

**హరే శ్రీనివాసా!**

–డా॥ కె.వి.రమణాచారి IAS(Retd)

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

ఫిబ్రవరి-2026
23వ సంవత్సరం
260 వ సంచిక

ముఖచిత్రం: రశ్మిక మందన్న, కార్టూన్-నాగిశెట్టి

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**

*FullPillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*
Dr. K.Ramakrishna, Jaydev, Sarasi,
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar, Krishna
GopalKrishna, Gandhi, Nagisetty,
Venkat, Bomman, Dayakar, Sangram,

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids,
Agarwala Sweets lane, Hyderabad -500001.
Mobile# 9666680857, 6301072906.

*Publisher& Editor-*
*Ramu.P*

| సంవత్సర చందా- | 2 సంవత్సరాల చందా- |
|---|---|
| రూ.300/- | రూ.600/- |

(పోస్టల్ చార్జీలు ఉచితం)

**జీవిత చందా- రూ.5000/-లు**

Gpay *or* Ppay # **9849630637**

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Akshagna Vidya Venkat
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*
K.V.V.Satyanarayana
Akshagna Publications
*Cartonist* JSR
K.Sundaresayya & Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala





Smile In Every Page... Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమున్నాయి?...


**ఈ నెల ప్రత్యేకతలు**

| | | |
|---|---|---|
| నవ్వు ఖర్చు లేని ఔషధం! | -ఎ.దయాకర్ | -10 |
| శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ, యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకట లక్ష్మీ స్మారక పురస్కారం, 'నవ్వుతూ తగ్గుదాం' కార్టూన్ పోటీలో బహుమతి ప్రదానోత్సవం | | -23 |
| లవ్ టుడే... | | -30 |

**కథలు**

| | | |
|---|---|---|
| టిట్ ఫర్ టాట్ | -సి.హెచ్.ప్రతాప్ | -18 |
| రా(సి)శి పెట్టని ప్రేమ కథ | -నల్లపాటి సురేంద్ర | -24 |
| సంతోషం | -పి.వి.రామశర్మ | -28 |
| ఖరీదైన పులుసు | -పద్మా పైడిమర్రి | -32 |
| గంతకు తగ్గ బొంత | -డా.బెల్లంకొండ నాగేశ్వరరావు | -36 |
| ఇల్లాగైతే .. ఎల్లాగయ్యా! | -పి.ఎల్.ఎన్.మంగారత్నం | -47 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| హాస్యాలు... లాస్యాలు | -ద్విభాష్యం రాజేశ్వరరావు | -17 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -20 |
| స్మైల్‌స్టార్స్ | -దాన | -34 |
| ఇండియన్ ఇంక్ | -శ్రీ సుదామ్ శేఖర్ | -31 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -40 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**సీరియల్స్**

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -12 |
| సినిమా తీద్దామా? | -గొలుసు సీరియల్ | -42 |

**కార్టూన్ శీర్షికలు**

| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -14 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -15 |
| ప్రొఫెషనల్ ఫన్ | -నాగిశెట్టి | -16 |
| హే భగవాన్ | -భగవాన్ | -33 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -38 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -45 |
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -46 |
| రిటైర్డ్‌లైఫ్ | -బొమ్మన్ | -49 |














**ఈ సంచికలో కార్టూనిస్టులు**

- జయదేవ్
- సరసి
- ఏవీఎమ్
- గాంధి
- గోపాలకృష్ణ
- కృష్ణ
- బొమ్మన్
- వందన శ్రీనివాస్
- శాయికృష్ణ
- రాజు
- బాచి
- పద్మ
- చక్రవర్తి
- సునీల్
- నాగిశెట్టి
- శేషి
- బీవీఎస్
- అర్జున్
- దానా
- అత్తలూరి
- డేవిడ్
- ఆదినారాయణ
- నాగ్రాజ్
- శర్మ
- పుష్ప
- శరత్‌బాబు
- రామ్‌శేషు
- మోహన్ కుమార్
- ఆనంద్ తోపల్లి
- సిరి
- ప్రేమ్
- భగవాన్
- దొరశ్రీ
- సురేష్
- లక్ష్మణ్ గోల్కొండ
- పి.పినాయుడు
- మైనేపల్లి
- ప్రసాద్ కాజ
- క్రిప్
- శ్రీధర
- వర్చస్వీ
- ఎమ్.రాము
- టి.ఆర్.బాబు
- భాను
- కాశ్యప్
- గిరి
- వై.శ్రీనివాసరావు
- ఓంకార్
- షేక్ సుభాని
- ఆయుషి


**గమనిక:**

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

# హాయ్‌...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు... సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**మ**నమందరం ఏదో ఒక దశలో 'అవమానం'తో బాధ పడటం జరుగుతుంది.


మానసికంగా అయ్యే ఈ గాయం ఎదుర్కోవటంలో చాలా సందర్భాల్లో నానా ఇబ్బందులు పడతాం... అయితే ఇక్కడ మనం గమనించాల్సిన ముఖ్య విషయమేమిటంటే అవమానాలకి కొలబద్ద అంటూ ఉండదు... మన మానసిక స్థితిని బట్టి దాని తీవ్రత ఆధారపడి ఉంటుంది. ఒకరు మనల్ని నలుగురి ముందు పలకరించకపోయినా... నలుగురిలో చులకనగా మాట్లాడినా, చేయాల్సిన పని చేస్తానని మాటిచ్చి, పట్టించుకోక పోయినా, మనకు కావలసిన వ్యక్తి మనకు తెలియకుండా ఒక విషయాన్ని దాచి పెట్టినా... మనం ఎక్కువ శాతం అవమానంగా భావించే అంశాలు!

అయితే వివిధ సంఘటనలు, రకరకాల అనుభవాల వలన మనం పొందే అవమానం వలన మనం కృంగిపోకుండా... మనల్ని మనం ఇంకా బలంగా మారడానికి దానిని నిచ్చెనగా వాడుదాం! ఎదుటివాళ్ళు చేసే 'అలాంటి' పని, మన పట్ల వారి ఆలోచన స్పష్టం చేస్తున్నదన్నది మాత్రం నిజం! ఇక్కడ మనం చేయాల్సింది... వాదనలకు పోకుండా మౌనంగా ఉండిపోవడమే... లేకపోతే చిన్న చిరునవ్వు నవ్వడం! మనం గుర్తు పెట్టుకోవలసిన ముఖ్య అంశం ఏమిటంటే... ఆ ప్రవర్తన, ఆ వ్యక్తి సంస్కారాన్ని తెలియజేస్తున్నది గానీ మన విలువని కాదని!

అలాగే ఎదుటివారిపట్ల మనం ప్రవర్తిస్తున్న తీరుని కూడా ఒకసారి సరి చూసుకుందాం! మనం ఎక్కడ ఎదుటివారి ప్రవర్తన వలన బాధ పడ్తున్నామో... అలా మనం ప్రవర్తించకుండా జాగ్రత్త పడి.... మన వలన ఎవరూ బాధ పడకుండా చూద్దాం!

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని

కోరుకుంటూ...



## రీ సౌండ్!




**✦ పి.వి. పద్మావతి మధు నివ్రితి**
**సికింద్రాబాద్**

కొత్త సంవత్సర (2026 జనవరి) ముఖచిత్రం, అరుదైన- అందమైన-గౌరవం, మాళవిక మనోజ్‌కు దక్కింది ఆ అదృష్టం. రాము గారు, సంపాదకీయంలో చక్కగా చెప్పారు... అందం - ఆనందం పరిధిలో ఉండాలి అని... అంతే కాదు ప్రతీది అతి ఉండకూదదు... తిండి తినటం, షాపింగ్, ఖర్చు, సినిమా, సెల్‌ఫోన్, టీవీ, శీతల పానీయాలు, జంక్ ఫుడ్, హోటల్ తిండి... ఉప్పు, నూనె, చక్కెర, కారం వాడుక -తినటం... అన్నింటికి పరిధి ఉండాలి. భూత-గత స్మృతుల నుండి పాటాలు నేర్చుకోవాలి. తప్పులను ఎప్పుడూ సవరించుకోవాలి - పునరావృతం చేయవద్దు ... దేవుడు చేసిన మనిషి అన్నాక.

రామకృష్ణగారి తెలుగు వ్యాకరణ-హాస్య కథలు మిస్ అవుతున్నాము. ప్రతి సంచికలో కనీసం ఒక పేజీ ... ప్రచురించగలరని విజ్ఞప్తి. నవ్వులాట (గాంధీ మనోహర్) ఆఖరి వాక్యం దాకా ఉత్కంఠతతో సాగింది. శోభన్-కొండ బాబుకి కావలసిన అందమైన భార్య లభించింది. విధి-లిఖితం యెవ్వరూ మార్చలేరు.


**✦ ఆర్.శ్రీకాంత్, బెంగళూరు**

జనవరి హాస్యానందం బాగుంది. ముఖ్యంగా ఇందులో కథలు వేటికవే ప్రత్యేకంగా ఉంది. 'ఆకాసం' ఆవిర్భావ సభ ఆశ్చర్య పరిచింది. తెలుగు కార్టూనిస్టులందరూ ఒక గొడుగు కిందకి రావటం ఎంతైనా ఆనందకరం. మంచి కవరేజ్ ఇచ్చారు. ఈ సంచికలోనే ప్రచురించిన కార్టూన్ పోటీల ఫలితాలులో బహుమతి పొందిన కార్టూన్లు మన కార్టూనిస్టుల స్థాయిని నిరూపించింది. ఇంత చక్కగా సమన్వయం చేస్తూ, సకాలంలో పత్రిక వెలువరుస్తున్న మీకు అభినందనలు.

**✦ కె.వి.రాజేశ్వరీ, నెల్లూరు**

హాస్యానందం- ఆరోగ్యకరమైన హాస్యానికి కేరాఫ్ అడ్రస్ అంటే అతిశయోక్తి కాదు. ఎలాంటి అభ్యంతరకరమైన 'జోకులు' లేకుండా విషయ సేకరణ చేస్తున్న మీ కృషి అభినందనీయం! నాలుగు కాలాల పాటు ఈ పత్రిక వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. ఈ సంచికలో హాయ్! సానందంగా'లో రాముగారు చెప్పినట్లు మన 'పరిధి' ఎరిగి మనం ప్రవర్తించాలన్న మాట చాలా చక్కగా ఉంది. చిన్న చిన్న మాటల్లో జీవిత సత్యాలను చెబెతున్న రాముగారికి ధన్యవాదాలు.

## హాస్యానందం-3 కథల సంపుటి ఆవిష్కరణ







ప్రఖ్యాత హాస్య పత్రిక హాస్యానందం సంపాదకులు పి.రాముగారు 'హాస్యానందం-3' కథల సంపుటిని విశాఖపట్టణం, పౌర గ్రాంథాలయంలో జనవరి 10న ఆవిష్కరించారు.

హాస్యానందం రాముగారి ప్రోత్సాహంతో ఈ సంపుటిలను వెలువరిస్తున్నానని సంకలనకర్త శ్రీ గంగాధర్ వడ్లమన్నాటి అన్నారు.

శ్రీయుతులు ద్విభాష్యం రాజేశ్వరరావు, రైటర్స్ అకాడమీ వి.వి. రమణమూర్తి, డి.వి.సూర్యారావులు అతిథులుగా పాల్గొన్నారు.

'సంపుటి వద్దు సంకలనాలు వేస్తే బాగుంటుంది కదా అని కొందరి సలహా మేరకు ఈ సంకలనలను తీసుకు వస్తున్నాని సంకలనకర్త అన్నారు. సంకలనాలు త్వరగా జనంలోకి వెళతాయి-అని అన్నారు.

ద్విభాష్యంగారు మాట్లాడుతూ- హాస్య కథలకు ప్రత్యేకత ఉంది. పాఠకులు చదువుతారు మళ్ళీ మళ్ళీ గుర్తుకు తెచ్చుకుంటారు. కష్టాల్లో ఉపశమనం హాస్యకథలు ఇస్తాయి. హాస్యం గొప్పది. టిక్ టాక్, రీల్స్ వంటి సోషల్ మీడియాలోనూ హాస్యమే ప్రధానంగా ఉంది. అన్నారు.

రైటర్స్ అకాడమీ శ్రీ వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ- రైటర్స్ అకాడమీ రచయితల కథలను ప్రచురించి ఒక వేదిక కల్పిస్తుంది. కొత్త తరానికి రచనలపై ఆసక్తి పెంచాలి... ఆ దిశగా పోటీలు జరపాలి- భావితరానికి మంచి యువ రచయితలను అందిద్దాం!" అన్నారు.

"చిన్న పిల్లలను పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగేటట్లు పెద్దలు బొమ్మల పుస్తకాలు పిల్లలకి అందుబాటులో ఉంచాలి!... ఫోన్‌లకు దూరం పెట్టండి.." అని హాస్యానందం సంపాదకులు పి.రాము అన్నారు.



హాస్యానందంకు అత్యంత ఆప్తులు,

సహృదయశీలి

**డా॥ కె.వి. రమణ గారు,**

ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ వేంకటేశ్వరుణ్ణి

ప్రార్థిస్తూ...

**హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!**


## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు


**4500 రూపాయల బహుమతులు**

మన కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.











**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**
కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమతిగా **1000 రూపాయలు ఇస్తున్నారు.**


మొదటి బహుమతి- **రూ.500/-లు**
రెండవ బహుమతి- **రూ.300/-లు**
మూడవ బహుమతి- **రూ.200/-లు**




**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు**
**చొప్పున ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.


AKSHAGNA PUBLICATIONS





**శ్రీ కుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






**ప్రతి నెలా బహుమతులే!**


ప్రతి నెలా హాస్యానందంకు
వచ్చే కార్టూన్లలోంచి
**8 మంచి కార్టూన్లకు బహుమతులు**
ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు!

# నవ్వు ఖర్చు లేని ఔషధం!

-ఏ.దయాకర్
Cartoonist & Animator

**న**వ్వు అనేది కేవలం ముఖంపై కనిపించే చిరునవ్వు కాదు, నవ్వు మానవ జీవితంలో సహజమైన, శక్తివంతమైన భావప్రకటన. అది మనసులోంచి పుట్టే ఒక ప్రకాశం! నవ్వు మన మనసులోని దుఃఖాన్ని కరిగించే ఒక మంత్రం. నవ్విన వెంటనే మన లోపల ఉన్న భారం తేలిక అయిపోతుంది.

నవ్వినప్పుడు మన శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా వుంటాయి. 'మనం మనస్ఫూర్తిగా నవ్వినప్పుడు సుమారు 4000-5000 నాడీ కణాలు ఒకేసారి స్పందిస్తాయి' అని నవ్వు పై అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నవ్వు మనసులోని ఒత్తిడిని చెరిపేసి, ఆత్మలో సాంత్వనని నింపుతుంది.



**సానుకూల ఆలోచన పెరుగుతుంది...**

నవ్వే వ్యక్తి ఎప్పుడూ ఆశాజనకంగా ఉంటాడు. ఎంతటి క్లిష్టమైన పరిస్థితులు వచ్చినా, అందులో ఒక సరదా కోణం చూసి ముందుకు సాగుతాడు.

**నవ్వు వల్ల శారీరక ప్రయోజనాలు...**

నవ్వు వల్ల హృదయానికి వ్యాయామం చేసినట్టు అవుతుంది. నవ్వుతో గుండె వేగం కొద్దిగా పెరిగి, తర్వాత మళ్లీ సాధారణ స్థితికి వస్తుంది. దీని వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

**డాక్టర్లు చెప్పేది ఏంటంటే...** రోజూ కనీసం 10 నిమిషాలు నవ్వడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం 30 శాతం తగ్గుతుంది అని.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది...**

నవ్వినప్పుడు మన మెదడు 'ఎండోర్ఫిన్స్' అనే రసాయనాలు విడుదల చేస్తుంది. వాటిని ప్రకృతి సిద్ధమైన యాంటీబయాటిక్స్అంటారు. ఇవి శరీరంలోని Natural Killer cells ను చురుకుగా చేస్తుంది. ఇవి వైరస్‌లు, బ్యాక్టీరియాలతో పోరాడే శక్తిని పెంచుతాయి.



అందుకే తరచుగా నవ్వే వ్యక్తులు త్వరగా అనారోగ్యం పాలు కారు... మరియు వ్యాధుల నుంచి త్వరగా కోలుకుంటారు.

**ఒత్తిడి తగ్గింపు...**

ఈ రోజుల్లో ఒత్తిడి మనిషికి శత్రువు అయిపోయింది. నవ్వు మాత్రం దానిని తేలికగా జయిస్తుంది. నవ్వినప్పుడు మన శరీరంలోనికార్టిసోల్, అడ్రినలిన్వంటి ఒత్తిడి హార్మోన్లు తగ్గిపోతాయి. దీని వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది.

**మంచి నిద్ర...**

నవ్విన తర్వాత మన శరీరంలోని నాడీవ్యవస్థ సడలిపోతుంది. దీని వల్ల రాత్రి గాఢమైన నిద్ర వస్తుంది. సామాజిక పరిశోధనలు చెబుతున్నది ఏమిటంటే... రోజుకు కనీసం ఐదుసార్లు నవ్వే వారు నిద్రలేమి సమస్యతో బాధపడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయిఅంటున్నారు.

**ఊపిరితిత్తుల వ్యాయామం...**

నవ్వినప్పుడు మనం లోతుగా శ్వాస తీసుకుంటాం,ఆ తర్వాత బలంగా

విడిచేస్తాం. ఇది ఒకప్రకృతిసిద్ధమైన ప్రాణాయామం. దీని వల్ల ఊపిరితిత్తులు బలపడతాయి, శరీరంలో ఆక్సిజన్ సరఫరా మెరుగవుతుంది.

**సామాజిక సంబంధాల్లో నవ్వు పాత్ర...**

నవ్వు మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచే శక్తివంతమైన సాధనం. కలిసి నవ్వినప్పుడు విశ్వాసం పెరుగుతుంది, విభేదాలు తగ్గుతాయి... కుటుంబంలో, కార్యాలయంలో, సమాజంలో నవ్వు వాతావరణాన్ని సానుకూలంగా మార్చుతుంది. సామాజిక శాస్త్ర పరిశోధనల ప్రకారం, హాస్య భావన ఉన్న వ్యక్తులు నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ప్రదర్శిస్తారని, ఇతరులతో సులభంగా మమేకమవుతారని చెబుతున్నాయి.

అయితే నవ్వడానికి సందర్భం చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకి పక్కవాడు పడిపోవటం చూసేటప్పుడు మనకు అసంకల్పితంగా నవ్వు వస్తుంది. అప్పుడు నవ్వితే పరిణామాలు వేరేగా ఉంటుంది అని గ్రహించాలి.




**పని సామర్థ్యం మరియు సృజనాత్మకత...**

నవ్వు మన మెదడును రిలాక్స్ చేసి, కొత్త ఆలోచనలకు దారి తీస్తుంది. ఉద్యోగ ప్రదేశాల్లో హాస్యభరితమైన వాతావరణం ఉన్నప్పుడు ఉద్యోగుల ఉత్పాదకత పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం కూడా నవ్వుతో మెరుగుపడుతుంది.

**ఆధ్యాత్మిక కోణం...**

మన సనాతన ధర్మంలో నవ్వును దైవ స్వరూపంగా చూస్తున్నాం... శ్రీకృష్ణుడు ఎప్పుడూ చిరునవ్వుతో ఉంటాడు కదా! ఆ చిరునవ్వు అంటే ఆనంద స్వరూపం. సత్సంగాలలో గురువులు చెప్పేది– "నవ్వు అంటే దేవుడి పిలుపు."

ఎందుకంటే, నవ్వుతో మన మనసు కఠినత్వం తగ్గి, దయ పెరుగుతుంది.

అధ్యయనాల ప్రకారం... సంతోషంగా, తరచుగా నవ్వే వ్యక్తులు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నవ్వు జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచి, కష్ట సమయాల్లో ధైర్యాన్ని ఇస్తుంది.







**నేటి జీవన యాత్రలో నవ్వు భాగం కావాలి...**

ప్రతిరోజూ వ్యాయామం చేస్తాం...ఆహారం జాగ్రత్తగా తింటాం... కానీ నవ్వు కూడా దైనందిన సాధనలో భాగం కావాలి!

**నవ్వు ఖర్చు లేని ఔషధం!...**

ఉదయం లేచిన వెంటనే అద్దంలోకి చూసి నవ్వండి.
మీ ఇంట్లో వారితో చిన్న చిన్న సరదా మాటలు మాట్లాడండి.
రోజూ కనీసం ఒక్కసారి అయినా హాయిగా నవ్వడానికి ప్రయత్నించండి!

మనస్ఫూర్తిగా నవ్వడం కోసం హాస్యానందం పత్రికని కొని చదివి... ఆనందాన్ని ఆరోగ్యాన్ని పొందండి!

అది చేసిన రోజే మీరు గెలిచిన రోజు, ఆరోగ్యాన్ని పెంచుకున్న రోజు... **నవ్వే జనా నవ్వినో భవంతు!**



కథ-కథనం

**యండమూరి వీరేంద్రనాథ్**

**యర్రంశెట్టి శాయి**





# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగ పిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండో వాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో లలిత దగ్గరకు చేరతాడు. ఆనందరావు రాధని పెళ్ళి చేసుకోవాలనే తలంపుతో ప్లాన్లు వేస్తునే క్రమంలో...**ఆ తర్వాత...**

**"అవున్రా! కొంచెం అనీజీగా ఉంది. ఓకే తులసీ... ఉంటాను. రేపు ఉదయం కావాలంటే ఫోన్లో నీ ఇష్టం. ఇవాల్టికి మాత్రం వదిలేసెయ్!" అంటూ బలవంతంగా డిస్కనెక్ట్ చేశాడు.**

**"ఎవరు?" అడిగింది రాధ అనుమానంగా.**

**"వాడా? తులసీరావ్ అని... నా బెస్ట్ ఫ్రెండ్..! కవితలు రాసి ఫేస్బుక్లో పెడుతూ ఉంటాడు. వాటిని జనాలు చదవడం కోసం కింద అందమైన అమ్మాయిల ఫోటోలు జోడిస్తూ ఉంటాడు. 'ఆకాశం ఈనింది. అడివి నవ్వింది' అంటూ నిన్నేదో కొత్తగా కవిత రాశాడంట. ఇవాళ రాత్రికి వచ్చి వినిపిస్తానంటాడు. కానీ ఇవాళ మనకెలా కుదురుతుంది? అందుకే రేపు ఫోన్లో వింటానన్నాను." అంటూ ఆమె భుజాల చుట్టూ చెయ్యి వెయ్యబోతూ ఉండగా... "చచ్చాన్రో దేవుడో! మంచి ముహూర్తం చూసుకునే బస్సు మెట్టు మీద కాలు పెట్టినా ఈ గతేమిట్రో నాయనో..." అని బయట నుంచి పెద్ద కేక వినిపించింది.**

**ఆనందరావు ఒక్క ఉదుటన బయటకు పరిగెత్తి చూశాడు.**

**రామస్వామి సిద్ధాంతి!**

పై ప్రాణాలు పైనే పోగా తమాయించుకుని, ఆయన్ని తీసుకుని లోపలకు వచ్చాడు.

ప్రమాదం పూర్తిగా తప్పినట్టూ రతీదేవి హాయిగా ఊపిరి పీల్చుకుంది.

"వెధవ కరెంటు. ఊరికే పోయి ఛస్తుంది... ఇంకా నయం. మొదటి మెట్టు మీదే పడ్డాను. పై మెట్టయితే కాలు విరిగేది." ఆయాస పడుతూ అన్నాడు.

ఆయన అవతారం చూసి రాధ నవ్వాపుకుని... "అదో అదృష్టం లెండి!" అంది.

"అంతేలే తల్లీ..." అని... అంతలో ఏదో తట్టినట్టూ అనుమానంగా–"ఆ ఆడగొంతు ఎవరిదోయ్ ఆనందరావ్? జయలక్ష్మా?..." అని అడిగాడు.

ఆనందరావు రామస్వామి డొక్కలో పొడిచి...

"అబ్బే! కాదండీ. రాధ అని చెప్పాను కదా. ఈమే. అన్నట్టూ స్వామిగారూ... మీరెప్పుడూ నన్ను 'రావు' అని పిలిచేవారుగా... పూర్తి పేరెందుకు? అలానే పిలవండి. రాధా! ఈయనే నా ఫ్రెండ్. పై పోర్షన్ రామస్వామిగారు."

"అదేమిటి? పై ఇంటాయన ఎల్లుండి వరకూ రారని చెప్పి ఆయన సామాన్లు తెచ్చారు కదా సాత్విక్?" చీకట్లో పక్కనే సిద్ధాంతి ఉన్నాడన్న విషయం మర్చిపోయి అన్నది.

"సామాన్లా? సామాన్లేమిటి రావ్?"

ఆనందరావుకి ఏం మాట్లాడాలో తెలీలేదు.

"అదీ... ఇంకేదో విషయం లెండి. ఇంటికి సామాన్లు తేవాలని మేమిద్దరం ఎప్పట్నుంచో అనుకుంటున్నాం." అన్నాడు.

"అలాగా? నీకు సామాన్లెందుకు?"

"మా పెళ్ళయ్యాక నేల మీద పడుకోమంటారేమిటండీ? ఫర్నీచర్ వద్దా?"

"ఓహో! అదా? అర్థమయింది... అయితే ఈ అమ్మాయికి

ఇంకా పెళ్ళి కాలేదన్న మాట. గుడ్ సెలక్షన్."

"ఇవాళ పెళ్ళి చూపులండీ."

"ఆఁ? ఏవిటీ? నేను ముహూర్తం పెట్టకుండానే పెళ్ళి చూపులా?"

"పెళ్ళిచూపులంటే మరీ కచ్చితంగా అవి కాదనుకోండి. ఇప్పుడు వీళ్ళ డాడీ వస్తున్నారు. పెళ్ళి చూపులకి కొంచెం అడ్వాన్స్ చూపులన్న మాట. తీరా చూస్తే ఇక్కడ కరెంటు లేదు."

"పోనీ కొవ్వొత్తులు వెలిగించవయ్యా."

"రాధా! కాస్త ఆ అల్మారాలో చూడు."

రాధ అటు నడవబోయి స్టూలుకి కొట్టుకుని... "అబ్బా!" అంది.

రామస్వామి ఉలిక్కిపడి– "ఏయ్! ఏమిటయ్యా! అమ్మాయినేం చేస్తున్నావు?" అన్నాడు సందేహంగా.

"అబ్బా ఏమీ లేదు! మీరూరికే ఊహించేసుకోవద్దు" అని అతను అంటూ ఉండగా, అప్పుడే "అమ్మాయ్!" అంటూ తడువుఁ కుంటూ వీరభద్రరావు లోపలికొచ్చాడు.

రాధ అటు పరుగెత్తి కంగారుగా...

"వచ్చేశారా నాన్నా! రండి. తిన్నగా వస్తే కాళ్ళకు బల్ల తగులుతుంది. పక్కనుంచి రండి. మీరు కూర్చోవటానికి ఇటు పక్క సోఫా ఉంది." అంది.

"కరెంటు లేదా?" కంచు కంఠం ఖంగుమంది.

ఆనందరావు మర్యాద నిండిన స్వరంతో... "ఇలా నా చెయ్యి అందు కోండి సార్. సోఫా దగ్గరకు తీసుకెళ్తాను" అన్నాడు.

"ఎలా తీసుకెళతావు? పిల్లిలాగా నీ కళ్ళు చీకట్లో కనబడతాయా?" గంభీరంగా అడిగాడు కల్నల్.






"అబ్బే! లేదండీ. కానీ నా ఇల్లు కదండీ... ఏదెక్కడుందో నాకు తెలుస్తుంది కదండీ."

"అలాగా! అయితే క్రింద పడకుండా... రూమంతా ఓసారి పరిగెత్తు చూద్దాం!" సైన్యంలో అడిగినట్టు అడిగాడు కల్నల్.

"ఓ! పరిగెత్త గలనండీ..." అంటూ రెండు అడుగులు వేసి కుర్చీ తగిలి క్రింద పడ్డాడు.

"ఏమిటి చప్పుడయింది?"

"కుర్చీ పడింది. నేను పళ్ళేదు."

"షటప్! ఇలా అతి తెలివి ప్రదర్శించే వాళ్ళంటే నాకు ఒళ్ళు మంట."

"తెలివికీ, అతితెలివికీ తేడా ఏమిటి సార్?" నిజాయితీగా అడిగాడు.

నిజానికి చాలా మందికి సమాధానం తెలియని ప్రశ్న.

అయితే ఆయన దాన్ని అంత స్పోర్టివ్‌గా తీసుకోలేదు.

పళ్ళు బిగించి "...నుదుటి మీద పిస్టల్ పెట్టి మెదడు పగిలేలా కాలిస్తే అది తెలివి. అరికాలు మీద పెట్టి మెదడు పగిలేలాగా పైకి కొడ్తే అది అతి తెలివి." అన్నాడు.

పరిస్థితి విషమిస్తోందని గ్రహించిన రాధ చప్పున అందుకుంది.

"డాడీ!... ఇతనే సాత్విక్. నేనూ, ఇతనూ చేసుకోవాలనుకుంటున్నాం."

రామస్వామి ఉలిక్కిపడి, "సాత్విక్ ఏమిటి? చేసుకోవటం ఏమిటి?" అన్నాడు.

ఆనందరావు గాభరా పడి... "అదేనండీ! సాత్వికమాసంలో పెళ్ళి! మీరు కాసేపు సైలెంట్‌గా ఉంటే నేను కల్నల్‌గారితో మాట్లాడతాను." అన్నాడు.

"ఓ! ఇతనేనా రావు?" అన్నాడు కల్నల్.

"అవునండీ. నేనే."

"అవునూ!... ఇంట్లో కొవ్వొత్తి కూడా లేని వాడివి నా కూతురినేం పోషిస్తావోయ్?"

"పెళ్ళవగానే కొనేస్తాను సార్" కంగారుగా అన్నాడు ఆనందరావు.

"అయితే ఇప్పుడేం చేస్తావ్?"

"ఏం చేయమంటారండీ?"

"డోంటాస్క్ క్వశ్చన్స్. ఎదురు ప్రశ్నలు వేసే వాళ్ళంటే నాకు పరమ చిరాకు."

"చిరాకెందుకండీ? ఓహో...ఎదురు ప్రశ్నలు వేయకూడదన్నారు కదూ. సారీ సర్! అయినా సుఖ సంసారానికి కొవ్వొత్తి కావాలన్న సత్యాన్ని మీ ద్వారా తెలుసుకున్నాను సార్. నన్ను జ్ఞాన పునీతుడిని చేసిన మీకు నా కృతజ్ఞతలు..." మగాళ్ళకి బిస్కెట్టు వెయ్యటం పట్ల అంతగా అనుభవం లేని ఆనందరావు నోటికొచ్చినట్టు ఏదో మాట్లాడాడు.


అయితే ఆ మాటలకి వీరభద్రరావులోని మానసిక వికాసనిపుణుడు నిద్ర లేచాడు.

"...చూడు మిస్టర్ రావ్. ఎప్పుడయినా సరే ఓ విషయం గుర్తుంచుకో! చుట్టూ ఉన్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవటం కంటే ఓ చిన్ని దీపాన్ని వెలిగించటం బెటర్! తెలుసా?"

"ఆహా. ఓహో. అద్భుతం! నిజంగా తెలీదు సార్! కానీ చీకటి ఉంటేనే వెలుగు వాల్యూ తెలుస్తుందని మాత్రం తెలుసు... మీరేమంటారు? ఓ..! మీకు ఎదురు జవాబులు నచ్చవు కదూ!... సారీ సర్. వెలుగు విలువ తెలిస్తే ఇలా చీకటిని తిట్టుకుంటూ ఎందుక్కూర్చుంటాను సర్?"

"కూర్చోకేం చేస్తావ్? నీ దగ్గర అగ్గిపెట్టే లేదు... కొవ్వొత్తులూ లేవు!"

"అవున్సార్!అక్కడే అందరం దెబ్బ తిన్నాం."




"షటప్!ఈ నిరాశా వాదమంటేనే నాకు ఒళ్ళుమంట! పరిస్థితిని ఎదుర్కోవటానికి బుద్ధిమంతుడనేవాడు అనేక కోణాల నుంచి ఆలోచించాలి. ప్రస్తుతం సమస్య–చీకటి!పరిష్కారం–వెలుగు!చూశావా?పరిష్కారం ఎంత త్వరగా తెలిసిందో?"

"ఆహా! ఓహో! ఎంత నగ్నసత్యం చెప్పారు సార్. సమస్య చీకటి! పరిష్కారం వెలుగు! వండర్‌ఫుల్."

రామస్వామి కల్పించుకుని–

"పరిష్కారం కేవలం వెలుగే కాదండీ... వెలుగు ఎప్పుడు రావాలన్న దానికి మంచి ముహూర్తం చూడాలి... లేకపోతే ఆ వెలుగు వచ్చినా కనిపించదు." అన్నాడు.




వీరభద్రరావుకి ఒళ్ళు మండిపోయింది.

"ఛస్తే వెలుగు కనిపించటం ఏమిటి?" అని కూతురి వైపు తిరిగి... "రాధా! హూ ఈజ్ దిస్ అదర్ ఫెలో?" అని అడిగాడు.

ఆనందరావు కల్పించుకుని– "ఈయన రామస్వామిగారండీ. ఈ ఇంటి ఓనరు. పై భాగంలో ఉంటారు." అన్నాడు.

రామస్వామి "నమస్కారమండీ!" అన్నాడు.

"నమస్తే! ఏదీ మీ ముఖం ఓసారి చూడనీయండి" అంటూ వీరభద్రరావు లైటర్ వెలిగించాడు. ఆనందరావు ఒక్క దూకు ముందుకు దూకి, సోఫాకి అడ్డుగా నిల్చుని– 'ఉఫ్'మని దాన్ని (సోఫాని కాదు. లైటర్ని) ఆర్పేశాడు.

"ఏయ్! ఏమిటోయ్ ఇదీ?"

"అనవసరంగా అందులో పెట్రోల్ అయిపోతుందండీ. తరువాత మీకు తెగ ఇబ్బంది అవుతుందనీ..." అంటూ ఉండగా, రాధ తండ్రి వెనకకు వచ్చి "ఇక్కడ గ్యాస్ సిలిండర్ ఉంది డాడీ. అది బరస్ట్ అయితే అందరం చచ్చిపోతాం" అంది.

"లైటర్ వెలిగిస్తే సిలిండర్ బరస్ట్ అవుతుందా? మోస్ట్ అబ్సర్డ్ థియరీ. నాకేదో..." అని కల్నల్ అనబోతూ ఉండగా...

రాధ మాట మారుస్తూ... "డాడీ! మీకోసమని రావు ఓ మాంచి ఫారిన్ విస్కీ బాటిల్ తెప్పించాడు." అంది. వీరభద్రరావు ముఖంలో ఆనందం కనిపించింది.



"అలాగా. వెరీగుడ్!... ఇప్పటికి నీలో ఒక మంచి గుణం కనిపించిందయ్యా. అయితే ఇంకా ఆలస్యం దేనికి? వెళ్ళి తీసుకురా."

ఆనందరావు తడువుఁకుంటూ వెళ్ళి బాటిల్ తీసుకొచ్చాడు.


"గుడ్! రావోయ్! నువ్వు కూడా కూర్చో." అన్నాడు కల్నల్.

"అబ్బే! తను అస్సలు తాగడు డాడీ. కాఫీ వాసన కూడా చూడడు."

"అంత మంచి బాలుడా? మరి ఆ సంగతి ముందే చెప్పలేదేం? అనవసరంగా బ్యాడ్ ఇంప్రెషన్‌తో వచ్చాను... రామస్వామిగారూ! మీరయినా రండి" పెగ్గు వేస్తూ అన్నాడు.

"నేనా? శివశివా! మీకు కంపెనీ ఇస్తాను. కూర్చోండి." వాళ్ళు మాటల్లో పడగానే ఆనంద రావు మెల్లగా రాధ దగ్గరకు వెళ్ళి... చేయి గిల్లాడు. కెవ్వుమని అరిచింది. ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.

"ఏమిటమ్మా? ఏమయింది?" వీరభద్రరావు కంగారుగా అన్నాడు.







'ఎవరో గిల్లారు నాన్నా' అనబోతోంటే...

"ఉష్! నేనే..." చెవిలో గుసగుసలాడాడు.

"ఎలుక నాన్నా! కాలి మీద పాకింది!" అంది.

"నాక్కాబోయే అల్లుడు ఎలుకలు పాకే ఇంట్లో ఉండటం షేమ్!" అన్నాడు కల్నల్.

"పెళ్ళయ్యాక పందికొక్కుల ఇంటి కోసం ట్రై చేస్తానండీ" వినయంగా చెప్పి, రాధ చెవిలో రహస్యంగా– "ఒకసారి పడగ్గదిలోకి రా!..." అన్నాడు ఆనందరావు.

"పొత్తికడుపు పగిలిపోద్ది జాగ్రత్త!" అంది కఠినంగా.

"మైగాడ్! నీకెప్పుడూ అదే అనుమానం. రా చెప్తాను!" అంటూ తడువుఁకుంటూ అటు నడిచాడు.

రాధ అతని వెనుకే వెళ్ళింది.

"ఈ చీకట్లోనే ఆ సోఫా, మిగతా ఫర్నీచరూ మనం రామస్వామి గదిలోకి చేర్చేయాలి. మీ నాన్న మళ్ళీ సిగరెట్ వెలిగిస్తే, మొత్తం రసా భాస అయి... మీ డాడీ మన పెళ్ళి కాన్సిల్ చేసి పారేస్తారు."

"కానీ వాళ్ళక్కడ ఉండగానే ఎలా సాధ్యం?"

"ఆయన మందు కొడుతున్నారు. ఈయన కబుర్లు చెపుతున్నాడు. ఆ నిషాలో వాళ్ళకేమీ తెలీదులే."

"సరే పద!"


ఇద్దరూ టేబుల్ మోస్తూంటే రామస్వామి కాలికి కొట్టుకుంది.

"అబ్బా!" అని అరిచాడు.

"ఏమిటి? ఏమయింది?"

"టేబుల్ వచ్చి నా కాలికి కొట్టుకుంది..."

"టేబుల్ కొట్టుకుందా?... మీకు మందు అలవాటు లేదు కదా! అందుకని శరీరం గాలిలో లేచినట్టూ, టేబుళ్ళు ఎగిరొచ్చి కాలికి కొట్టుకున్నట్టూ అనిపిస్తుంది." **(సశేషం)**




'సాహితీ ప్రచురణలు' సౌజన్యంతో...

**"ము**ళ్ళపూడి వెంకటరమణగారు బాపుగారికి తప్ప మిగిలిన వారికి డైలాగులు రాయరు కదా! ఎందుకని?" అంటూ ఓ అమాయకుడు ప్రముఖ హాస్య రచయిత 'ఆదివిష్ణు'ని అడిగేడు.

"ముళ్ళపూడి వారి చేతివ్రాత బాపుగారికి తప్ప ఇంకెవరికీ అర్థం కాదు!" అంటూ టక్కున సమాధానమిచ్చారు ఆదివిష్ణు.





**అ**లనాడు కృష్ణాపత్రిక నడిపిన-ముట్నూరు కృష్ణారావుగారు గొప్ప మేధావి. మంచి హాస్యచతురులు కూడా!

ఆయన మరణ శయ్యపై వుండగా... ఆయన భార్య సన్నగా రోదిస్తూ వుంటే... ఆయన మెల్లిగా- "అప్పుడే... రిహార్సల్స్ మొదలుపెట్టావా?" అన్నారట నవ్వుతూ.



**భ**మిడిపాటి కామేశ్వరరావుగారు ఓ సభలో ప్రసంగిస్తూ మధ్యలో- "కారుచవక ఏది? చెప్పండి!"... అంటూ సభికులను ప్రశ్నించారు.

ఎవరూ సమాధానం చెప్పలేకపోతే... ఆయనే 'పుకారు!' అంటూ... ఛలోక్తిగా సమాధాన మిచ్చారు.

**సు**ప్రసిద్ధ నవలా, కథా, నాటక రచయిత, మంచి నటులు అయిన గొల్లపూడి మారుతీరావుగారు ఓసారి ఓ పాతపుస్తకాలు అమ్మే పేవ్‌మెంటు దుకాణానికి వెళ్ళి, అక్కడ తాను రాసిన 'పిడికెడు ఆకాశం' పుస్తకం కనబడితే, తీసి పేజీలు తిరగేస్తున్నారు.

కొంతసేపు ఆయన వంక తదేకంగా చూస్తున్న షాపువాడు- "చాలాసేపటి నుండి పేజీలు తిరగేస్తూ పుస్తకం చూస్తూ నిలబడ్డారు. ఆ పుస్తకం తీసుకుపోండి సార్! నాకు మీరు డబ్బులు ఇవ్వనక్కరలేదు. పిడికెడు ఆకాశం ఏమిటి సార్? బొత్తిగా భాషరాని రచయితలా వున్నాడు రాసినాయన!... పిడికెడు బియ్యం అనాలి... లేదా నీలి ఆకాశం అనాలి... అంతే కానీ పిడికెడు ఆకాశం ఏమిటి?" అన్నాట్ట!

**ఒ**కసారి శ్రీశ్రీగార్ని ఎవరో అడిగారట- "అయ్యా! మీ శిష్యరత్నం ఆరుద్రగారు ఎలా వున్నారు ?" అంటూ...

"శిష్యుడంటే అతనొప్పుకోడు! రత్నమంటే నేనొప్పుకోను!" అంటూ ఠకీమని సమాధానం చెప్పారు శ్రీశ్రీ.





**ఓ** సారి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రగారు భమిడిపాటి కామేశ్వరరావు గార్ని అడిగారట "అయ్యా! పెదవి మీదకు ఒక్క చిరునవ్వురేక చిందకుండా అంత హాస్య ప్రసంగం ఎలా చెయ్యగలరండీ?"అని.

"తింటూ వడ్డిస్తే ఏం బావుంటుంది చెప్పండి!" అంటూ సమాధానమిచ్చారు భమిడిపాటివారు.



# టిట్ ఫర్ టాట్

డా. సి.హెచ్. ప్రతాప్, 98660 71785

**ఏదేళ్లకు ఒకసారి వచ్చే గ్రహణం ఎలా కచ్చితంగా వస్తుందో... ఐదేళ్లకోసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడగానే లంబకోణపురం ఎమ్మెల్యే శ్రీ 'మహావీర ప్రసాద్ మాయావతి గారు' కూడా అదే కచ్చితత్వంతో దర్శనమిస్తారు.**

**ఐదేళ్లుగా నియోజకవర్గంలో కనిపించని ఆయన, ఎన్నికల సైరన్ మోగగానే... "అయ్యో! నేను ఇంకా ఎమ్మెల్యేనేనా?" అన్నట్టుగా నిద్రలేచారు.**

ఆయనని ప్రజలు చివరిసారిగా చూసింది గెలుపు రోజునే... అప్పటి నుంచి ఆయన దర్శనం దొరకడం అంటే చల్లని ఎండలో మంచు దొరకడం లాంటిది. ప్రజా సమస్యలు అంటే జ్వరం పట్టినట్టు చెమటలు పట్టి, అభివృద్ధి పనులంటే నిద్ర మందు వేసుకున్నట్టు కన్నులు మూసేసేవారు.

ఎన్నికల కాలం మొదలవ్వగానే, తెల్లటి కారు మీద దస్టు తుడిచి... నల్లటి గ్లాసులు వేసుకుని, పక్కన నాలుగురు భక్తులతో 'మహా నేత రీ-ఎంట్రీ' సీన్ మొదలైంది.

బొబ్బరయ్య కూడలికి వాహనం చేరగానే కారు దిగారు, కానీ వెంటనే రాజకీయ కరెంట్ షాక్! ఐదేళ్ల క్రితం తన పేరుతో కట్టిన అభివృద్ధి శిలాఫలకం కనిపించలేదు. దాని స్థానంలో మాత్రం పెద్దగా మెరిసే పోస్టర్...

"మా 'అదృశ్య నాయకుడు'కు స్వాగతం!"

"మిస్సింగ్ ఎమ్మెల్యే!"


ఫొటో కింద ఇలా రాసుంది...

"ఈ అదృశ్య నాయకుడి ఆచూకీ తెలిపిన వారికి ఇన్నాళ్లుగా ఖర్చు పెట్టకుండా దాచిన అభివృద్ధి నిధుల్లోంచి తగిన బహుమతి ఇవ్వబడును!"

అదే సమయంలో మరో అద్భుతం!

సుమారు యాభై మంది ప్రజలు ముఖ్యంగా మహిళలు చేతుల్లో రాగి చెంబులు పట్టుకుని, ఎమ్మెల్యే ముందు వరుసగా నిలబడ్డారు. ఇది స్వాగతమా?... నిరసనమా?... అని ఎమ్మెల్యే మెదడు హ్యాంగ్ అయింది.

ఐదేళ్ల క్రితం "ప్రతి ఇంటికి మరుగుదొడ్డి" అని గర్జించిన మహావీర ప్రసాద్‌గారి మాట చివరికి గాలిలో కలిసిపోయింది... వాగ్దానం మాత్రమే నిలిచింది... కానీ మరుగుదొడ్లు మాత్రం కలల్లో కూడా కనిపించలేదు. అందుకే ఈసారి ప్రజలు చేతులు మీద కూర్చోలేదు కొత్త తరహా రాజకీయ థియేటర్ మొదలుపెట్టి, వాగ్దానాలనే ప్రధాన పాత్రలుగా వేదికపై నిలిపేశారు!




ముందుకు వచ్చిన పెద్దమ్మ కాకమ్మ నవ్వుతూ– "అయ్యా ఎమ్మెల్యే గారూ! మీరు కట్టిస్తానన్న మరుగుదొడ్లు ఇంకా కలలలోనే ఉన్నాయి. మేము మాత్రం రోజూ నిజ జీవితంలోనే కష్టపడుతున్నాం. మీ రాక సందర్భంగా... అదిగో, మా దినచర్యకు రెడీగా ఉన్నాం!... ఈసారి మీ ముందే మేము... మా దినచర్య నిర్వహించబోతున్నాం!" అంటూ చెంబును గాల్లోకి ఎత్తింది.

తర్వాత సుంకర తాత వచ్చాడు.

"మీ వాగ్దానాలు మా జీవితాల్లో దీపంలా వెలిగాయి... కానీ కరెంట్ లేకుండా! అందుకే, ఈ ఐదేళ్లు మా ఇంట్లో ఉన్న ఈ లాంతరును మీ సన్మానానికి తెచ్చా!" అని కారు ముందు పెట్టాడు.

ఎలాగో తప్పించుకుని ఎమ్మెల్యే స్కూల్ వైపు వెళ్లాడు.

అక్కడ పిల్లల చేతిలో బేనర్లు...

"మాకు మూత్రశాలలు వద్దు సార్! మీరు పెట్టిన శంకుస్థాపన శిలాఫలకం అయినా ఇవ్వండి. కూర్చుని ఉపశమనం పొందడానికైనా పనికొస్తుంది!"

ఇంతలో నెమ్మదిగా ముందుకు వచ్చిన రామశాస్త్రి తాత. కళ్లలో కోపం లేదు... కానీ కడుపులో నిండిన బాధ.

"నాన్నా ఎమ్మెల్యే గారూ! ప్రజాప్రతినిధి అంటే జీతం తీసుకునే బాస్ కాదు... జవాబుదారీగా పనిచేసే ఉద్యోగి. మీరు వేసిన రోడ్లు ఇప్పుడు కాలువలయ్యాయి. అందులో పడి ప్రాణాలు పోయాయి. మీ నిధులు ఎక్కడికి మాయమయ్యాయో తెలియదు... కానీ మా బతుకులు మాత్రం గుంతల్లో పడిపోయాయి!"


ఇక చాలు! ఎమ్మెల్యే ముఖం ఎరుపుగా, ఆకుపచ్చగా, నీలంరంగులకు మారిపోయింది. గాబరాలో చెమటలు కార్చుకుంటూ, చెమట కంపు కొడుతున్న చేతి రుమాలుతో ముఖం

తుడుచుకుంటూ నలిగిపోయిన ఖద్దరు బట్టలు సర్దుకుంటూ...

"ఈ రోజుకి ఈ సన్మానం చాలురా!... ఇలాంటివి ఇంకోసారి జరిగితే, మన అభివృద్ధి శిలాఫలకమే నేలమట్టం అవుతుంది!" అని సెక్రెటరీతో గట్టిగా అన్నాడు.

డ్రైవరు మొదట గేర్ వేయకముందే, ఎమ్మెల్యే సీట్లో వాలిపోయి...

"రేపటినుంచి ప్రచారం మొదలు కానీ... ఈ ఊరిని మాత్రం బ్లాక్ చేయ్యి. వేరే గ్రామం నుండి మన ప్రచారం మొదలు పెడదాం, ఈ ఊరివారి ఓట్లకు మంగళం పాడాల్సిందే!" అని సెక్రెటరితో చెప్పుకొని బాధపడ్డాడు.




కారు దుమ్ము రేపుకుంటూ, వెనుక బురద నీళ్లు ఎగసి కారు గాలిలో కలిసిపోయింది. ప్రజలు కాసేపు చూస్తూ నిలబడ్డారు, తర్వాత ఒక్కసారిగా హర్షధ్వానాలు వినిపించాయి.

"చూశారుగా! బాగానే పరిగెత్తాడు! ముఖం చూపే ధైర్యం లేక పారిపోయాడు!" అని నవ్వుతూ అరిచారు.

ఒక వృద్ధుడు మరింత గంభీరంగా అన్నాడు–

"ఇదే సరైన మందు! మేము ఐదేళ్లు ఎదురుచూశాం, ఈ రోజు మా ఓర్పుకి చక్కని ప్రతిఫలం దొరికింది. నాయకుడికి సరైన 'తీరు–తీర్పు' చికిత్స ఇచ్చాం!"

జనాల్లో హాస్యం, ఆగ్రహం కలగలసి, ఊరంతా ఒకే మాట వినిపించింది...

"మా నాయకుడు కాదు... మాయమైపోయిన మారాజు!"


లంబకోణపురం ప్రజలు ఆ రోజు ఒక అద్భుతమైన రాజకీయ సత్యానికి పునర్విరామం పెట్టారు. ప్రజలు నోరు మూసుకుంటారు... కానీ మెదడును మూసుకోరు! ఐదేళ్లు వాగిన మాటలు, కుండలో పెట్టిన పాలులా కాదు... పొయ్యి మీద మర్చిపోయిన పాలులా ఒక్కసారిగా పొంగి పొర్లాయి.

ఎన్నికల ఉదయం రాగానే,ఇన్నాళ్ల నిశ్శబ్దం అగ్నిపర్వతం కాదు... పూర్తి ప్రెషర్ కుక్కర్‌లా సీటీ ఓటు వేసి పేలింది!

ఆ రోజు బల్లెట్ పెట్టె కేవలం పెట్టె కాదు... ప్రజల చేతిలో ఉన్న తీర్పు యంత్రం. ఓటు అంటే సాదా గుర్తు కాదు... నాయకుల అబద్ధాలపై వేసిన తుదిముద్ర. ప్రజల కోపం అంటే న్యాయస్థానం తీర్పు కాదు... అది అమలు అయ్యే శిక్ష!

నాయకుల మోసం అంటే కథ కాదు...

అది ఎన్నికల రోజునే కాలిపోయే రాజకీయ అగ్నికీల!






# అప్పుతో చెలగాటం

**జీవితమన్నాక సమస్యలు, అవరోధాలు, కష్టాలు, నష్టాలు ఇలా సముద్రంలో అలల్లాగా వస్తూ వుంటాయి. అవి రాక ముందే వాటి ఫలితాలను అంచనా వేసి వాటిని ఎలా పరిష్కరించుకోవాలో సిద్ధంగా ఉండడమే కార్యసాధకుల లక్షణం.**

**ఈ కథలో కథానాయకుడు అయిన పశుపతి కార్యసాధకుడు కాకపాయే... మరి ఆయన గారికి వచ్చిన సమస్య ఆయనను ఊరకే వదిలేస్తుందా... తొక్కి నార తీయదూ?**

పశుపతి క్యారక్టర్ గురించి చెప్పాలంటే, హైదరాబాద్‌లో ఏదో ఉద్యోగం వెలగబెడుతూ తనకి వచ్చే జీతం డబ్బుతో సర్దుకోకుండా, ఎవరి దగ్గరైనా అప్పు చేసీ దాన్ని ఎగ్గొట్టి ఆ సొమ్ముతో జల్సాలు చేస్తుంటాడు.

ఇలా కొన్నాళ్ళు గడిచాక పశుపతికి అప్పులు ఇచ్చే శాల్తీలు సన్నగిల్లిపోయారు... కాదు... కాదు... పూర్తిగా కరువై పోయారు. దాంతో తనకి అప్పులిచ్చే పీపుల్స్ కోసం వెతుకులాట మొదలెట్టాడు. వెతకంగా వెతకంగా... తన ప్రయత్నం ఫలించింది. కేవలం ఆధార్ కార్డ్ జెరాక్స్ కాపీ తీసుకుని, రెండు రూపాయల వడ్డీకే... సోమయాజులు అనే ఓ పెద్దాయన అప్పులు ఇస్తాడని తెల్సుకున్నాడు.

వన్ ఫైన్‌డే సోమయాజులు ఇంటికి పశుపతి వెళ్ళాడు. అప్పుడే పూజ ముగించుకుని, నుదుటిన కుంకుమ బొట్టుతో ఆయన వచ్చి పశుపతి దగ్గర ఆశీనులయ్యాడు... గుడిలో పూజారిలాగా సాధు స్వభావం ఉట్టి పడే విధంగా చాలా సౌమ్యుడిలా వున్నాడు ఆయన. ఇలాంటి వాడి దగ్గర అప్పు తీసుకుని ఎగ్గొట్టినా ఏమీ చేసుకోలేడని మనసులో అనుకున్నాడు పశుపతి.

తనకి పాతికలక్షలు అప్పు కావాలనీ నెల రోజుల్లోనే తిరిగి ఇచ్చేస్తానని చెప్పీ... తన ఆధార్ కార్డ్ జెరాక్స్ కాపీని సోమయజులుకు ఇచ్చాడు పశుపతి. అది తీసుకుని పాతిక లక్షలు ఇస్తూ... 'రెండు రూపాయిలు వడ్డీ... ప్రతినెలా వడ్డీ ఇదేరోజు తప్పకుండా ఇవ్వాలి." అన్నాడు సోమయాజులు.

'సరే' అన్నాడు పశుపతి.

ఆ డబ్బు తీసుకుని బయటకు వచ్చాక...ఇది కలా? నిజమా? అని తెల్సుకోడానికి తనకు తానే తొడపాశం పెట్టుకున్నాడు పశుపతి. నొప్పి అనిపించింది. ఇదే నిజమే! కల కాదు. అనుకున్నాడు పశుపతి.

లైఫ్ అనేది చాలా చిన్నదనీ... అవకాశం వున్నప్పుడల్లా ఎంజాయ్ చేయాలనుకుంటాడు పశుపతి.ఆఫీస్ పని మీద వైజాగ్ వెళ్తున్నట్టు తన భార్యతో అబద్ధం చెప్పి బ్యాంకాంగ్ వెళ్ళిపోయాడు. అక్కడ వారం రోజులు ఫుల్లుగా ఎంజాయ్ చేసి మాతృదేశం తిరిగి వచ్చాడు.

ఓ రోజు పశుపతిఆఫీస్‌కు వెళ్తుంటే, ఒక చోట ఎవరో ఓ వ్యక్తిని పట్టుకుని పిచ్చి కుక్కను కొట్టినట్టు చావగొడుతున్నాడు. ఏంటో చూద్దామని అక్కడికి వెళ్ళాడు.

అక్కడ కొడుతున్న వ్యక్తి సోమయాజులు.

అది చూసి బిగ్‌షాక్‌కు గురయ్యాడు.

సోమయాజు ఆ వ్యక్తిని పట్టుకుని కొడుతున్న కారణం తెల్సుకున్నాడు. ఆ వ్యక్తి సోమయాజుల దగ్గర అప్పు తీసుకుని... ఒక నెల వడ్డీ ఆలశ్యంగా ఇచ్చాడన్న కోపంతో కొడుతున్నాడని అక్కడి వాళ్ళు చెప్పారు.

దాంతో పశుపతిలో కలిగిన భయం వర్ణనాతీతం.

ఇన్నాళ్ళూ సోమయాజులు ఇచ్చిన అప్పు ఎగ్గొట్టాలని పశుపతి ఫుల్లుగా ప్రిపేర్ అయి వున్నాడు. కానీ, పొద్దున్న జరిగిన సంఘటనతో పశుపతిలో టెన్షన్ మొదలైంది. పాతిక లక్షల్లో పది లక్షల దాకా... బ్యాంకాంగ్‌లో ఎంజాయ్‌మెంట్‌కు ఖర్చు పెట్టేశాడు.

పశుపతికి ఏం చేయాలో అర్థం కాక...



రాత్రంతా నిద్ర పోకుండా ఆలోచిస్తూ ఉండి పోయాడు. తెల్లవారుజామున వండర్ ఫుల్ ఐడియా తట్టడంతో నిద్రలోకి జారుకున్నాడు.

పశుపతి పొద్దున్నే లేచి ఆఫీస్‌కు వెళ్ళకుండా లక్షరూపాయలు జేబులో పెట్టుకుని పేకాట క్లబ్బుకు వెళ్ళాడు. దాంతో గెలిచి సోమయాజుల బాకీ తీర్చేయాలనుకున్నాడు.

ఆ రోజు అదృష్టం అనేది పశుపతికి ఆమడ దూరంలో ఉందేమో... ఆ లక్ష రూపాయలు పేకాటలో రెండు గంటల్లో పోయాయి. దాంతో ఇంటికి వెళ్లి మరో లక్ష తీసుకొచ్చాడు.

అదీ పోయింది. అలా అదే రోజు పది లక్షలు పోగొట్టాడు.

తనకీ రోజు అదృష్టం బాగా లేదని పేకాట ఆడడం మానేసి ఇంటికి వెళ్ళిపోయాడు.

ఇంట్లో పడుకుని ఆలోచిస్తూ... ఆలోచిస్తూ వుండగా అర్థరాత్రి తర్వాత మహోత్తరమైన ఐడియా తోచింది. దాంతో సమస్యకు సొల్యూషన్ దొరికిందన్న ఆనందంతో గుర్రుపెట్టి నిద్ర పోయాడు.

✦ ✦ ✦

"ఏంటీ మీ సమస్య?"అని పశుపతిని అడిగాడు ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ శివానందం.

'ఎవరు' సినిమాలో అల్లు అర్జున్ ఫేస్‌కు రామ్‌చరణ్ ఫేస్ పెట్టినట్టు ... మీరూ కూడా అలా చేయగలరా సర్?" డౌట్‌గా అడిగాడు పశుపతి.

"వై నాట్ బ్రో!!... ముఖం ఎవరిదైన మీరే తెచ్చుకుంటారా? లేక నా దగ్గర వున్న వాటిల్లో ఏదైనా మీకు పెట్టమంటారా?" అని అడిగాడు సదరు ప్లాసిక్ సర్జన్ శివానందం.

"మీ దగ్గర వున్న దాన్నే పెట్టండి సర్!" అన్నాడు పశుపతి.

"అలా ఐతే ఫీజు నాలుగు లక్షలా ఇరవై రెండు వేలు అవుతుంది!" అన్నాడు.

"నో ప్రాబ్లం సర్!" అని డబ్బు ఇస్తూ...

"సర్... సర్జరీ తర్వాత నా వాయిస్ కూడా పోయి వేరే వాళ్ళ వాయిస్ నాకు వస్తుందా?" అడిగాడు పశుపతి.

"యా! ఎవరు సినిమాలోలాగా నీకు ఎవరిదైతే ముఖం పెడతామో వాళ్ళ వాయిసే నీకూ వస్తుంది..." అని ఫ్రిడ్జ్‌లో నుండి... ఓ డజన్ ముఖాలు తీసి చూపించాడు. వాటిలో నుండి ఒక ఫేస్‌ను పశుపతి సెలెక్ట్ చేసుకుని–

"ఈ ఫేస్ ఎవరిది సర్ ?" అని అడిగాడు.

"తెలీదు బ్రో! ఎవరో అనాథ అనుకుంటా... నా క్లినిక్‌లోనే హార్ట్ఎటాక్‌తో చచ్చి పోయాడు. నెల రోజులైనా శవాన్ని కలెక్ట్ చేసుకోడానికి ఎవరూ రాలేదు. దాంతో ఇతన్ని మొహాన్ని తీసుకుని పెట్టుకున్నాను... ఇప్పుడు నీకు పని కొస్తోంది." అని అన్నాడు శివానందం మిగతా మొహాల్ని ఫ్రిడ్జ్‌లో పెడుతూ.

అహర్నిశలు కష్టపడకుండా అరగంటలో సర్జరీ చేసి పశుపతి మొహం మార్చేశాడు ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ శివానందం.

పశుపతి తనని తాను అద్దంలో చూసుకుని ఆశ్చర్యపోయాడు.

కృతజ్ఞతగా సర్జన్ పాదాలకి నమస్కరించి వెళ్ళిపోయాడు.


పశుపతి ఇంటికి వెళ్లి తన భార్యతో అసలు విషయం చెప్పి... ఆ సోమయాజులకు తన ఇంటి అడ్రస్సు తెలియకుండా వేరే ఇంటికి షిఫ్ట్ అయి పోవాలనుకున్నాడు.

✦ ✦ ✦

పశుపతి ఇంటికి వచ్చి చూస్తే... తాళం వేసుంది. పక్కింటి ఆవిడతో–

"మా ఆవిడ ఎక్కడికి వెళ్ళింది?" అని అలవాటులో పొరపాటుగా అనేసి వెంటనే...

"పశుపతిగారి భార్య ఎక్కడికి వెళ్ళింది?" అని అడిగాడు.






"ఆ పశుపతిగాడు ఎవరో సోమయాజులు అనే ఆయన దగ్గర పాతిక లక్షలు తీసుకున్నాడట! ఆ బాకీ తీర్చేసీ ఆయన భార్యను తెచ్చుకోమని ఆమెను తీసుకుని పోయాడు" చెప్పింది.

దాంతో పశుపతి కళ్ళు బైర్లు కమ్మాయి. టెన్షన్ తో కడుపులో దేవినట్టు అయి వామ్టింగ్ సెన్సేషన్ స్టార్ట్ అవడంతో అక్కడి నుండి వెళ్ళిపోయాడు.


పశుపతి తన భార్య గురించి... సోమయాజుల అప్పు గురించి ఆలోచించుకుంటూ రోడ్ మీద నడుస్తూ వెళ్తున్నాడు. ఇంతలో పశుపతి పక్కన ఓ కారు వచ్చి ఆగింది.

అందులో నుండి ముగ్గురు శాల్తీలు దిగి పశుపతిని ఎత్తిపట్టుకుని కారులో కుదేసి అక్కడినుండి స్పీడ్‌గా వెళ్ళిపోయారు.

పశుపతికి నోట్లో గుడ్డలు కుక్కారు. వాళ్ళు అస్సామి మాట్లాడుకుంటూ వుండడంతో పశుపతికి బొత్తిగా అర్థం కావడం లేదు. నిజం చెప్పాలంటే పశుపతికి తెలుగు తప్ప వేరే భాషలు వున్నాయనే విషయం కూడా తెలీదు.

రాత్రంతా జర్నీ చేసి అస్సాంలో ఒక ఊరికి పశుపతిని తీసుకెళ్ళారు. వాళ్ళ పశుపతిని బప్పన్ అనే వాడు అనుకుని ఇక్కడికి తీసుకుని వచ్చారన్న సంగతి అర్థం అయింది. పశుపతిని చూడగానే ఊర్లో వాళ్ళు మూకుమ్మడిగా దాడి చేసి, శక్తివంచన లేకుండా కొట్టారు.

దాంతో పశుపతికి ఒక కాలూ... చెయ్యి పూర్తిగా విరిగిపోయాయి. తర్వాత తెల్సింది




ఏంటంటే బొప్పన్ అనే వాడు ఇదే ఊళ్ళో దేవుడి విగ్రహాలు దొంగతనం చేసి పారిపోయాడట... ఈ పశుపతి ఆ బొప్పన్ అనే వాడి ముఖం పెట్టుకున్నాడు అనే విషయం తెలీక ఈ కన్ఫ్యూజన్ చోటు చేసుకుంది.

బొప్పన్ అనే వాడి లాగే వున్న పశుపతిని తాము పొరపాటుగా తీసుకొచ్చామని ఆ ఊరి వాళ్ళు తీరిగ్గా రియలైజ్ అయ్యారు. దాంతో పశుపతికి సారీ చెప్పి వదిలేశారు.

'ఆ బొప్పన్ ఇంకా ఎన్నెన్ని నేరాలూ ఘోరాలూ చేశాడో ఏమో!...' అనుకుంటూ మొహానికి మాస్క్ పెట్టుకుని అక్కడి నుండి పారిపోయాడు పశుపతి.

✦✦✦

ప్లాస్టిక్ సర్జన్ శివానందం క్లినిక్‌కు పశుపతి కుంటు... కుంటూ వచ్చాడు. జరిగింది చెప్పి తన మొహాన్ని మళ్ళీ తనకే అమర్చమని ఏడుస్తూ వేడుకున్నాడు.

'సరే' అని అలాగే చేశాడు శివానందం.

సోమయాజుల దగ్గరకు పోయి తొందర్లో పాతికలక్షలు ఇస్తానని చెప్పి తనభార్యను తెచ్చుకోవాలని ఆయన ఇంటికి వెళ్ళాడు పశుపతి.


పశుపతి భార్య విషయంలో సోమయాజులు చేసిన దుశ్చర్య తెలుసుకున్న మహిళా కమీషన్ వాళ్ళు ఆయనను అరెస్ట్ చేయించారనీ, దాంతో అతగాడికి మూడేళ్ళ జైలు శిక్ష పడిందని పశుపతి తెల్సుకున్నాడు.

పశుపతి ఆనందంగా తన ఇంటికి వెళ్ళాడు.

తన తప్పుని క్షమించమని తన భార్య కాళ్ళు పట్టుకుని అడిగాడు. పవిత్ర భారతదేశంలో కొంతమంది భార్యలు సారీ చెబితే చాలు ఎంత తప్పునైనా క్షమించేస్తారు. అలాంటిది పశుపతి తన భార్య కాళ్ళు పట్టుకుని మరీ సారీ చెప్పేసరికి బేషరుతుగా క్షమించేసింది.

సోమయాజులు జైలునుండి రిలీజ్ అయి రావడానికి మూడేళ్ళు పడుతుంది. ఈ లోగా పాతికలక్షలు అప్పు చేయకుండా... కష్టపడి సంపాదించీ తద్వారా ఆయన బాకీ తీర్చేయాలనుకుని నిర్ణయించుకున్నాడు పశుపతి.

సో... ప్రస్తుతం పూర్తిగా ఆ పని మీదే వున్నాడు... మారిన మన కథానాయకుడు పశుపతి.



# శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ, యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకట లక్ష్మి స్మారక పురస్కారం, 'నవ్వుతూ తగ్గుదాం!' కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

**హా**స్యానందం సౌజన్యంతో నిర్వహించిన శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ... యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారం, 'నవ్వుతూ తగ్గుదాం' కార్టూన్ పోటీ ప్రదానోత్సవం వైభవంగా జరిగింది.

జనవరి,26న, సాయంకాలం, విజయవాడ 'బాలోత్సవ భవన్‌లో' జరిగిన ఈ కార్యక్రమంలో కార్టూనిస్టులు, కార్టూనిష్టులు, హాస్య రచయితలు, హాస్యప్రియులు పాల్గొన్నారు.

ఈ సభకు అతిథులుగా–ఆం.ప్ర.నాటక అకాడమీ చైర్మన్–**శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ,** ప్రముఖ దంత వైద్య నిపుణులు–**డా.వి.కమల,** 'ఆకాసం' ప్రెసిడెంట్– **శ్రీ బాచి,** ప్రముఖ కార్టూనిస్టు– **శ్రీఏవీమ్,** హాస్యానందం ఎడిటర్– **శ్రీ రాము.పి,** కార్టూనిస్ట్, పోటీ నిర్వాహకులు–**శ్రీ పద్మదాస్** పాల్గొన్నారు.

హాస్యానందం మాసపత్రిక సంపాదకులు రాము మాట్లాడుతూ అవరోధాలు, అవాంతరాలు దాటుకుంటూ 23 ఏళ్ళుగా హాస్యానందం పత్రిక తీసుకువస్తున్నట్లు చెప్పారు. కార్టూనిస్ట్‌లకు, పత్రికలకు ఆదరణ కొంతమేర తగ్గటానికి కారణాలు విశ్లేషించారు. ప్రాంతం ఏదైనా తెలుగు కార్టూనిస్ట్ లంతా ఐకమత్యంగా ఉండి, కార్టూన్ కళను కాపాడుకునేందకు కృషి చేయాలన్నారు. గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యురాలు– డా.కమలగారు మాట్లాడుతూ కార్టూన్ కళలోని వైవిధ్యాన్ని, కార్టూనిస్ట్‌ల వైదుష్యాన్ని ప్రశంసించారు.

ప్రముఖ కార్టూనిస్ట్ ప్రసాద్ కాజగారికి యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారం అందించి, ఘనంగా సత్కరించారు. అనంతరం గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు.




ప్రపంచ దయాబెటిస్ దే సంద =ర్భంగా హాస్యానందం సౌజన్యంతో డా॥ రామ కుమార్ గారు నిర్వహించిన 'నవ్వుతూ తగ్గుదాం' కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

తొలుత చిరంజీవి చాందిని, చిరంజీవి లోహితాక్షి, తమ నృత్యాలతో సభకు స్వాగతం పలికారు.

సాహితీవేత్త డాక్టర్ కప్పగంతు రామకృష్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమాజంలోని సన్నివేశాలను ప్రాతిపదికగా తీసుకుంటూ, అందరిని నవ్వుల్లో ముంచేత్తే కార్టూన్లు సమాజానికి ప్రతిబింబాలుగా నిలుస్తాయని, అనేక ఒత్తిడిల వలలో చిక్కుకుంటున్న ఇప్పటి సమాజానికి తమ నవ్వుల ద్వారా ఉపశమనం కలిగించే మానసిక వైద్యులుగా కార్టునిస్టులను అభివర్ణించారు– ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్– శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ గారు.

ప్రముఖ కార్టూనిస్ట్ 'ఆకాసం' ప్రెసిడెంట్ శ్రీబాచి మాట్లాడుతూ కార్టూన్ మిత్రులకు సమాజంలో మరింత గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్ట్‌ల సంఘం–యువతరాన్ని కార్టూనిస్ట్‌లుగా తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.



# రా[సి]శి పెట్టని ప్రేమ

నల్లపాటి సురేంద్ర, 9590792553

**అర్ధరాత్రి ఒంటి గంట దాటాక పరిమళ నుండి ఫోన్ రావడం తో ఉదయ్ ఉలిక్కి పడి లేచాడు.**

**ఈ టైమ్ లో ఫోన్ చేసింది ఏమిటి? ఏమైనా ఎమర్జెన్సీ నా అనుకుంటూ ఫోన్ ఎత్తాడు!**

**"బేబీ!..." అంటూ ఏడుపు రాగం అందుకుంది.**

"అరే ఏమైంది పరిమా? దొంగలు ఎవరైనా వచ్చారా?"

"లేదు బేబీ!"

"పీడకల ఏమైనా వచ్చిందా?"

"లేదు బేబీ!"

"హెల్త్ బాగోలేదా?"

"లేదు బేబీ!"

"మరెందుకు ఫోన్ చేసావు ఈ టైమ్‌లో?" చాలా కోపంగా ఉదయ్ అడిగే సరికి...

మళ్ళీ గట్టిగా ఏడవటం మొదలు పెట్టింది!

"నీ కోపమే నీ శత్రువు, నీ కోపమే మనం విడిపోవడానికి కారణం, నీ కోపమే మన ప్రేమ సమాధి అవ్వడానికి సాక్ష్యం!"

అర్థం కాని మాటలతో... అడ్డదిడ్డంగా మాట్లాడుతున్న పరిమళ నోటికి ఎలా తాళం వెయ్యాలో ఉదయ్‌కి అర్థం కాలేదు.

"ఉదయం నుండి ఆఫీసు టెన్షన్ ఇప్పుడు నీ టెన్షన్ అసలు విషయం చెప్పు!..." అని ఉదయ్ మృదువుగా అడగ్గానే...

"నీ రాశి వాళ్ళకి అసలు బాగోలేదంట ఈ సంవత్సరం మొత్తం కష్టాలతో కాపురం... నష్టాలతో స్నేహం, బాధలతో ప్రతి ఉదయం, విసుగుతో మధ్యాహ్నం..." అని పరిమళ చెబుతూ ఉండగా...

"చాలు ఇంక ఆపేయ్!" అన్నాడు ఉదయ్ కోపంగా.


"చూసావా?! ఇప్పటికే నువ్వు చాలా కోప్పడ్డావు..." అంటూ చెప్పింది పరిమళ.

పరిమళ మాటలు కి శాంతించి...

"ఇప్పుడేం చేయాలి బంగారం?"

"నువ్వు అర్జెంట్‌గా రాశి మార్చుకో!"

ఆ మాటకి ఒక్కసారిగా బుర్ర గోకున్నాడు.




"రాశి మార్చుకోవడం ఏమిటే తింగరి?"

"ఎందుకు మార్చుకోకూడదు?"

"బొంబాయ్,ముంబై అయింది!... మద్రాస్, చెన్నై అయింది! అలహాబాద్ ప్రయాగ్‌రాజ్ అయింది!"

"అవి ఊర్లు పేర్లు వాటికి అవకాశం ఉంటుంది!"

"నీకు కూడా అవకాశం ఉంటుంది మార్చుకుంటావా లేదా?" చెప్పి ఫోన్ కట్ చేసింది పరిమళ.

సడన్‌గా ఫోన్ కట్ చేయడంతో తల బొప్పి కట్టింది ఉదయ్‌కి.

తర్వాత మళ్ళీ ఫోన్ చేసి 'సరే' అని చెప్పగానే పరిమళ గొప్ప సంబరపడిపోయింది.

తరవాత రోజు బీచ్‌లో కలుసుకున్నారు...

"నాకు చాలా ఆనందంగా ఉంది. నీ రాశి మార్చుకోవచ్చు ఒక మహాపండితుడును కలిశాను 3లక్షలు ఇస్తే మార్చుకోవచ్చు అంటా!"

"నీకు ఏమైనా పిచ్చా?" అంటూ తల మీద కొట్టాడు.

వెంటనే పరిమళ పెద్దగా కేక వేయడంతో వారి చుట్టూ పది మంది చేరారు.

వాళ్లకి సర్ది చెప్పడానికి తల ప్రాణం తోకకొచ్చింది ఉదయ్‌కి.

రాశి మార్చుకోవడానికి కుదరదు అది నీ భ్రమ– అని చెప్పినా పరిమళ ఒప్పుకోలేదు ఉదయ్‌ను తీసుకువెళ్ళింది.

మహా పండితుడు సమక్షంలో 3లక్షలు వ్యయంతో భారీ సెట్టింగ్‌లతో రెండు రోజులు కూర్చోబెట్టి ఉదయ్ రాశి మారిందని ఆయన చెప్పగానే పరిమళ లక్కీ డ్రాలో లక్షలు విలువ నగలు పొందినట్లు హాయిగా ఫీల్ అయింది.

ఆ పండితుడు ఉదయ్‌ను ఉద్దేశించి.

"ఈ రోజు నుండి నీకు కలిగిన అష్ట దరిద్రాలు పోయి భోగభాగ్యాలు సిరి సంపదలు కాసులు పంటలతో పాటు అత్యంత విలువ గల రాశ్యధిపతి శుక్రుడి సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో లభిస్తాయి...ఆదాయ మార్గాలు బాగా విస్తరిస్తాయి. ఆస్తిపాస్తులు పెంచుకునే అవకాశం కూడా ఉంది!" అనగానే పరిమళ చప్పట్లు కొట్టింది.

అర్థకాని అయోమయంతో ఆ పండితుడు

వైపు పరిమళ వైపు రెండు మూడుసార్లు చూశాడు ఉదయ్.

పరిమళ గట్టిగా అరుస్తూ–

"ఉదయ్! ఈ రోజు నుండి నీ జాతకం మారిపోయింది!" అని గట్టిగా హత్తుకోవడంతో ఉదయ్ కూడా సరేలే అని జాతకం మారి పోయింది అని తను కూడా సంతోషించాడు.

సంవత్సరం తర్వాత...

"బేబీ! ఈ సారి కూడా నీ రాశి బాలేదు. ఆదాయం2, వ్యయం15 అంట ఇలా అయితే మనకి చాలా కష్టం మన కలిసి ఆనందంగా జీవించ లేము. నువు మళ్ళీ రాశి మార్చుకోవాలి!"

"నీకు ఏమైనా పిచ్చా?" అనేసరికి... పరిమళ ఫోన్ పెట్టేసింది.

మళ్ళీ తప్పని పరిస్థితిలో పరిమళ ఆనందం కోసం లాభాలు వచ్చే రాశి కోసం మళ్ళీ మహా పండితుడు సమక్షంలో 3లక్షలు వ్యయంతో భారీ సెట్టింగ్‌లతో ఉదయ్ రాశి మార్చుకోవడంతో పరిమళ మళ్ళీ చప్పట్లు కొట్టి ఉదయ్‌ను హత్తుకుంది.

మళ్ళీ సంవత్సరం గడిచింది!

"బేబీ నువ్వు రాశి మార్చుకున్నా నీ తలరాత మారలేదు.పాత రాశి ఉంచుకున్న బాగుణ్ణు ఆ రాశే బాగుంది ఇప్పుడు!"

"నువ్వే కదా...మార్చుకో!... మార్చుకో... అంటూ వెంటాడి వేటాడి వేపుకుని తిన్నావు!"

"నేను నీ మంచి కోరే చెప్పాను... నన్ను అనుమానిస్తున్నావా? బ్రేక్ అప్!" అంటూ ఫోన్ కట్టేసింది.

తర్వాత ఎంత ట్రై చేసినా ఫోన్ కలవ లేదు ఉదయ్‌కి.

కొద్ది రోజులు తర్వాత పరిమళ ఫోన్ చేసి అసలు రాశులే లేని కొరియన్ అబ్బాయిను లవ్ చేస్తున్నాను నన్ను మరిచి పో! ఇంకెప్పుడూ నా గురించి ఆలోచించకు సెలవు బై!" అని ఫోన్ కట్టేసింది.

ఉదయ్ చాలా బాధ పడి... పరిమళ నాకు రాసి పెట్టలేదు...భగవంతుడు నాకు మంచి రాశి పెట్టలేదు..." అంటూ విచారించాడు.

ఉదయ్ ఒకసారి రోడ్ మీద నడిచి వెళ్తుంటే మహా పండితుడు కనిపించాడు.

"గురువుగారికి నమస్కారాలు!" చెప్పగానే–

"మూవీనా? షార్ట్ ఫిల్మా?"

అర్థం కానట్లు చూశాడు ఉదయ్.


"మీరు మహా పండితుడు కదా!"

"ఒక్కొక్కసారి ఒక్కో క్యారెక్టర్‌లో ఉంటాను!"

"అంటే మీరూ...."

"ఎస్! నేను జూనియర్ ఆర్టిస్ట్ నుండి మొదలు పెట్టి సీనియర్ ఆర్టిస్ట్ అయ్యాను డైలీ వెయ్యి మాత్రమే తక్కువ ధరలో ఎప్పటికీ మీకు అందుబాటులో..."

ఉదయ్‌కి అప్పుడు జ్ఞానోదయం అయింది. పరిమళ 'ప్రేమపిపాసి' అనుకున్నగానీ 'మాయ పిశాచి' నా?..."అమ్మో! నా ఆరు లక్షలు!" అంటూ లబోదిబోమంటూ పోలీసుస్టేషన్‌కి పరుగందుకున్నాడు.





# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2026

## సందర్భంగా నిర్వహిస్తున్న

# కార్టూన్ పోటీలు

**డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో...**

తొలి తెలుగు కార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావు జయంతి–మే,20,

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా

హాస్యానందం నిర్వహిస్తున్న

ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి.



## తలిశెట్టి రామారావు పురస్కారం

**40,000 రూపాయల నగదు బహుమతులు**

ఇరవై ముగ్గురికి

| | |
|---|---|
| మొదటి బహుమతి– | రూ.10,000 + ప్రశంసాపత్రం |
| రెండవ బహుమతి– | రూ.6,000 + ప్రశంసాపత్రం |
| మూడవ బహుమతి– | రూ.4,000 + ప్రశంసాపత్రం |
| విశిష్ట బహుమతులు (20)– | రూ.1000 + ప్రశంసాపత్రం |

మీరు పంపే కార్టూన్లు
ఏ పోటీకి అనేది స్పష్టంగా రాయాలి!

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-
**hasyanandampoteelu@gmail.com**

**నిబంధనలు:**

- 300dpi లో స్కాన్ చేసి... jpeg ఫార్మెట్‌లో మెయిల్ చేయండి.
- అశ్లీల కార్టూన్లు పంపవద్దు.
- ఒకరు 4 కార్టూన్లు మాత్రమే పంపాలి.
- పరిశీలనలో ఉన్నవి, కాపీ కార్టూన్లు పంపవద్దు.
- కార్టూన్ అటాచ్ చేసేటప్పుడు మీ పేరు ఫోన్ నెంబరు తప్పనిసరిగా రాయాలి
- న్యాయనిర్ణేతలచే ఎన్నుకోబడిన కార్టూన్లకు బహుమతులు ఇవ్వబడు తుంది. ఈ విషయమై ఎలాంటి వాదోపవాదాలకు తావుండదు.
- బహుమతి పొందని కార్టూన్లు సాధారణ ప్రచురణకింద హాస్యానందంలో ప్రచురించబడదు.
- ఫలితాలు హాస్యానందం మే,2026 సంచికలో ప్రచురించబడుతుంది.




## శేఖర్ అవార్డు-2026

**10,000 రూపాయల నగదు బహుమతి**

ఒక్కరికే!

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ శేఖర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న

**శేఖర్ అవార్డు-2026**

కార్టూన్ పోటీకి 'కుక్క ప్రేమలు' అనే అంశంతో
కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

## బాపురమణ కార్టూన్ పురస్కారం-2026

**8,000 రూపాయల నగదు బహుమతి**

ఒక్కరికే!

2025 జనవరి నుండి 2026 జనవరి దాకా
ఏ మీడియాలోనైనా మీరు వేసిన కార్టూన్‌లోంచి
మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒకటి పంపిస్తే
వాటిలో ఒకదానికి బాపురమణ పురస్కారం ఇస్తూ
సన్మానించాలని నిర్ణయించాము.

## అక్షజ్ఞ పురస్కారం-2026

**10,000 రూపాయల నగదు బహుమతి**

పదిమందికి

(ఒకొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున)

అక్షజ్ఞ పబ్లికేషన్ వారు నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీ అంశం: **పుస్తక ప్రేమ**

(భార్యాభర్తల మధ్య జోకులు నిషిద్ధం)

**కార్టూన్లు మాకు చేరవలసిన చివరాఖరి తేదీ**

**1,ఏప్రిల్,2026**



**బహుమతి ప్రదానోత్సవం మే,20న హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది.**




## బ్రహ్మానంద పురస్కారం-2026

**5,000 రూపాయల నగదు బహుమతి**

ఐదు గురికి

(ఒకొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున)

సోదర కార్టూనిస్టుల కళా విన్యాసాలకు
ఆనందించాలని...

'కళారత్న' శ్రీ బ్నిం గారు

**క్యాప్షన్‌లెస్**

కార్టూన్ పోటీని నిర్వహిస్తున్నారు.

(పర్యావరణం కార్టూన్లు వద్దు బాబోయ్)

# సంతోషం

పి.వి.రామశర్మ, 9490244344

**ఆ హాస్పిటల్లో లేబర్ రూమ్ బయట, సినిమాల్లో చూపినట్టు, ఆందోళనగా తెగపచార్లు చేసేస్తున్న ఆనంద్‌తో– "కంగ్రాట్సండీ! మీకు అబ్బాయిపుట్టాడు!..." అని వచ్చి చెప్పిన ఆ నర్సమ్మని ఆనందంతో ఎత్తుకు గిరగిరా తిప్పబోయి, ఆమె భారీకాయం చూసి ఝడుసుకుని... ఆ ఆలోచన మానేసి, "థాంక్యూ, చూడొచ్చా!" అనడిగాడు ఆతృతానందాల్తో.**

**"నిరభ్యంతరంగా! కానీ అదంత వీజీకాదు. మా సంతోషానికి ఏమన్నా ఇస్తేనే చూడనిచ్చేది!" అందామె చేయి చాపుతూ.**

**పిల్లాడుపుట్టిన ఆనందంలో, వాణ్ణి చూడాలనే ఆత్రంతో ఓ వందనోటు తీసి చేతిలో పెట్టాడు ఆనంద్.**

"ఏమిటీ!? వందా!... తమబొందండి! ఇదండి!" అని మర్యాదపూర్వకంగా తిట్టి... ఆ వందా తిరిగిచ్చేస్తూ... "తియ్యండి! ఓ అయిదొందలో, వెయ్యో!" అందామె దర్పంగా.

"ఇది మరీ అన్యాయం!... అయినా, మా సంతోషానికి ఎంతిస్తే అంత సంతోషంగా తీస్కోవాలి తప్ప ఇలా డిమాండేమిటీ!?" అన్నాడు కోపంగా.


"బాగుంది సారూ!... నేను మా సంతోషం కొద్దీ..." అన్నానుగానీ, మీ సంతోషం అని అన్లే!" అందామె గడుసుగా.

ఇదేం లాజిక్ అని గొణుక్కుంటూ..."సర్లే! డిశ్చార్జ్ అయేలోపు, వీళ్లతో ఇంకా ఏం అవసరాలొస్తాయో అనుకుని...

"సర్లెండి! మీ సంతోషంకొద్దీ!" అని వొత్తి పలుకుతూ అయిదువందలనోటు తీసిచ్చాడు.

"గుడ్! ఇప్పుడురండి!" అని లోపలికి తీసుకెళ్లింది.

నీరసంగా ఉన్నా నవ్వుతూ ఉన్న భార్యని, ఆమె పక్కలో ఉన్న పుత్రుణ్ణి చూసి మురిసిపోయాడు. తర్వాత... తల్లీ పిల్లాడిని రూమ్‌లోకి మార్చాక, ఆ స్ట్రెచర్ బాయిస్, ఓ ఆయమ్మ... "ఏదో మీ, మా సంతోషంకొద్దీ!" అన్నారు చేయిచాస్తూ.




"మీక్కూడానా? ఇప్పుడే ఆ నర్సుకిచ్చాగా! ఆమెనడిగి తీసుకోండి!" అన్నాడు నిష్కర్షగా ఆనంద్.

"ఆవిడ షేర్ ఆవిడదే సార్. అసలే ఆవిడ ఓ షేర్ లాంటిది. మేం అడిగితే ఇంకేమన్నా ఉందా?... అయినా మా వాటా మాకు మీరే ఇవ్వాలి! వేరేవాళ్లతో షేరింగ్ కుదర్దు!" అని తెగేసిచెప్పి, ఓ అయిదువందలు లాగేశారు.

ఆ తర్వాతి మూడురోజుల్లో రూము తుడిచిన వాళ్ళు, బాత్‌రూము కడిగినవాళ్లు, ఎవరికి వారే మా సంతోషం అంటూ తలో రెండొందలు గుంజారు. డిశ్చార్జ్ అయ్యాక, బయట కొబ్బరికాయ దిష్టితీసి కొట్టినావిడ మా సంతోషానికి ఏమన్నా ఇవ్వకపోతే ఇప్పుడు తీసినదిష్టి మీకే తగుల్తుంది అని భయపెట్టి ఓ రెండొందలు లాగింది...

ఇంకా గేట్ వాచ్మాన్ లాంటి కొందరు బుర్ర గోకుడు సంతోషాలు కలిపి పిల్లాడు పుట్టిన సంతోషం ఖర్చు ఓ అయిదువేలదాకా వదిలింది.

"సుపుత్రా!... కొంపపీకరా! అంటే... ఇదేనేంట్రా!" అని కొడుకుని చూసి నవ్వుకున్నాడు మురిపెంగా.

✦✦✦

అయితే ఆనంద్ సంతోషం ఖర్చు అంతటితో ఆగలేదు.

వాడికి రోజూ నీళ్ళుపోసే ఆయమ్మ ఒప్పుకున్న బేరానికి అదనంగా సంతోషం అంటూ ఓ అయిదొందలు పీకింది. కొడుక్కి సంతోష్ అని పేరుపెట్టి బాలసార అట్టహాసంగా చేశాడు ఆనంద్.

ఓ వందమంది దాకా భోజనాలకి వచ్చారు. కేటరింగ్ స్టాఫ్ కూడా షరతులువర్తిసాయి అన్నట్టు, మా స్టాఫ్ సంతోషం అంటూ కేటరింగ్ భోజనాల ఖర్చు కాకుండా అదనంగా ఓవెయ్యి లాగారు.

ఇక కొడుకు బర్త్ సర్టిఫికేట్ తీసుకునేటప్పుడు కూడా మున్సిపల్ స్టాఫ్ సంతోషం ఆనంద్‌కి దుఃఖం కలిగించింది.

ఆ తర్వాత, వాడి పుట్టువెంట్రుకలు తీయించడానికి తిరుపతి వెళ్లినప్పుడు, అక్కడ, కళ్యాణ కట్టవద్ద అంతా ఫ్రీ అని బోర్డులున్నా...

"సారూ! చంటిపిల్లడికి మొదటిసారి పుట్టువెంట్రుకలు తీయించారు. ఇంత చిన్నపిల్లాడికి  ఒక్కగాటు కూడా పడకుండా గుండుచేసినందుకు మీ సంతోషం కొద్దీ ఏమన్నా ఇవ్వండి. అసలు మాకు బట్టలుపెట్టాలి మీరు. పోన్లెండి!" అని కనికరించి ఓఅయిదొందలు లాగారు.

ఆ తర్వాత చాలా సందర్భాల్లో సంతోషాల పేరిట ఎవరెవరికో ఆనంద్ బాగానే ముడుపులు చెల్లించుకున్నాడు.

✦✦✦

ఆ తర్వాత కొన్నాళ్ళకు ఆనంద్ తల్లికి అనారోగ్యం ఎక్కువై హాస్పిటల్లో చేర్పించినా, దురదృష్టవశాత్తూ ఆమె బ్రతకలేదు. ఆమె శరీరాన్ని ఇంటికితీసుకొచ్చేటప్పుడు కూడా హాస్పిటల్ స్టాఫ్... మీ సంతోషం కొద్దీ ఏమన్నా!.... అని అడగబోయి, ఆనంద్ విషాద వదనం చూసి, "ఏదో! మీ దుఃఖం కొద్దీ!" అని డిమాండ్ చేసి మరీ తీసుకున్నారు. ఆ తర్వాత ఆమె డెత్ సర్టిఫికేట్ పొందే  సమయంలో కూడా ఆనంద్‌ని అక్కడి స్టాఫ్ సంతోషం ఏడిపించింది.

ఇన్ని ఈతి 'సంతోష' బాధలు తర్వాత ఇల్లుకట్టుకునే ప్రయత్నంలో కూడా ఆనంద్‌కి మున్సిపల్ కార్పొరేషన్ నుండి రావాల్సిన ప్లాన్ అప్రూవల్స్ వగైరాలకి, ఆపై ఇంటి రిజిస్ట్రేషన్ కి భారీ సంతోషాలు వదిలాయి.

కాలం ఎప్పుడూ ఒకేలాఉండదు కనుక, ఆనంద్ జీవితం కూడా కొన్ని ఒడిదుడుకులకు లోనైంది.

వయసు పైబడి మంచానపడ్డ తండ్రి... భార్యకు గైనిక్ సమస్య...



పిల్లాడి పైచదువులకు భారీ ఖర్చులు వగైరా అతనికి మనశ్శాంతి లేకుండా చేయసాగాయి. కవలపిల్లలైన బిపి, సుగర్ కూడా ఆనంద్ ఒంట చేరాయి.

ఓసారి కూతుర్నిచూడ్డానికివచ్చిన ఆనంద్ మామగారు, ఆనంద్‌తో–

"వెంటనే మీ ఇద్దరిజాతకాలు చూపించు కోండి. ఏవన్నా గ్రహశాంతులుంటే కనక, అవి చేయిస్తే మంచిరోజులొస్తాయనన్నాడు.

ఆనంద్‌కి ఇలాంటివి ఇష్టంలేకపోయినా, భార్యకూడా చూపించమనడంతో సరేనన్నాడు.

మామగారే తనకి తెల్సిన ఓ జ్యోతిష్కుడి దగ్గరికి తీసుకెళ్ళాడు.

ఆయన ఇద్దరి జాతకాలు చూసి, "మీ ఇద్దరి గ్రహస్థితి అస్సలు బాలేదు. గురుడికి, శుక్రు డికి, శనికి, రాహువుకి వెంటనే జపాలు చేయించాలి. ఓ ఎనభైవేలు ఖర్చవుతుంది!" అని వాళ్ళ ముఖాలుచూసి...

"సర్సరే! ఓ డెబ్భైఅయిదువేలకే వీళ్ళపేరిట గ్రహశాంతికి జపాలు చేయించేద్దాం!..." అన్నాడు.

మిగిలిన అయిదు గ్రహాలూ ఏం చేశాయి? పాపం వాటికి శాంతి అక్కర్లేదేమో! పోన్లే! వాళ్ళు కరుణించారు అనుకుని...


"ఆ జపాలు చేయిస్తే మా కష్టాలు, అనారోగ్యాలు తీరిపోతాయా గురువుగారూ?" అనడిగాడు ఆనంద్ అపనమ్మకంతో కూడిన ఆశతో.


"తీరిపోవచ్చు. ఒకవేళ తీరకపోయినా కష్టాలతీవ్రత తగ్గుతుంది. ఆ గ్రహాల ఆగ్రహదృష్టి అనుగ్రహదృష్టికి మరలుతుంది. ఏమైనా మనకనుకూలంగాలేని గ్రహాలని సంతోషపరచడం మన విధి కదా నాయనా!" అన్నాడు ఆయన.


"ఓహో! గ్రహాలక్కూడా సంతోషాలుంటాయన్నమాట. ఆహా!" అనుకున్నాడు ఆనంద్.



## లవ్ టుడే...



# ఇండియన్ ఇంక్
## భారతీయ కార్టూనిస్టులు

**ప్రతి నెలా ఇతర భాషలకు చెందిన ఒక భారతీయ కార్టూనిస్టుల పరిచయం**

**నిర్వహణ: నాగిశెట్టి**

## శ్రీసుదామ్ శేఖర్ (ఒడియా కార్టూనిస్ట్)

**మే,**03,1972 లో జన్మించిన వీరి పేరు శ్రీ సుదామ్ శేఖర్. వీరి తండ్రి శ్రీ రామనాథ్, తల్లి శ్రీమతి జానకి. వీరికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.


వీరు గ్రాడ్యుయేషన్ చేసిన పిమ్మట M.Raye Burn School of Cartooning లో కార్టూనింగ్‌లో డిప్లొమా చేశారు.

ఒడిస్సాలోని నరసింగపూర్, దిగాపహాండిలో నివాసం ఉండే శేఖర్ 35 సంవత్సరాల నుండి ఒడియాలో కార్టూన్లు వేస్తున్నారు. వీరు రాజకీయ మరియు సాంఘీక కార్టూన్లు వేస్తూ ఉంటారు.

ఒక జాతీయ పత్రిక రాష్ట్రదీప్ ద్వారా బెస్ట్ కార్టూనిస్ట్ అవార్డ్ పొందడంతో పాటు వీరు అనేక కార్టూన్ల పోటీలలో బహుమతులు పొందారు.

కార్టూనింగ్ అనేది భగవంతుడు ఇచ్చిన బహుమతి అని అంటారు.






కార్టూన్లు హాస్యం, వ్యంగ్యం పంచడంతో పాటు కొంత సమాజానికి పనికివచ్చే Content ఇవ్వాలని వీరు భావిస్తారు.

ప్రతీ రోజూ కార్టూనింగ్ ప్రాక్టీస్ చేస్తూనే ఉండాలి అంటూ, అప్పుడే Perfection వస్తుంది అంటారు. సహజంగా ఉండే కార్టూన్లు గీయడానికి ఇష్టపడే వీరు అనుకరణ, కాపీలకి దూరంగా ఉండాలంటారు. వీలయినంతవరకు extraordinary గా గీయాలంటారు.

రాష్ట్రదీప్ వార పత్రిక, MBCTV, బడాఖబర్, సమాలోచన, వాయిస్ ఆఫ్ ఒరిస్సా, న్యూస్ పేపర్ అరౌండ్ ఒడిషా, న్యూస్‌పేపర్ నిర్భయ్ మొదలైన వాటిలో వీరు కార్టూనిస్ట్‌గా, డిజిటల్ ఆర్టిస్ట్‌గా పని చేశారు.

వీరు ఎక్కువగా జాతీయ,అంతర్జాతీయ వార్తలపై కార్టూన్లు వేస్తూ ఉంటారు.

ప్రస్తుతం శ్రీ సుదామ్ శేఖర్ సమాజ అనే ఒడియా దిన పత్రికలో పనిచేస్తున్నారు.

https://www.facebook.com/cartoonist.sudam- వీరి ఫేస్బుక్ ఖాతా.

Sudamsekhar.blogspot.com అనేది వీరి బ్లాగ్ పేరు.

వీరి ద్వారా మరిన్ని సమాజనికి ఉపయోగపడే కార్టూన్లు రావాలని, వీరికి మరింత కీర్తి కలగాలని, మన మంతా మనస్ఫూర్తిగా కోరుకుందాము.






# ఖరీదైన పులుసు

పద్మా పైడిమర్రి, 7675045608

**"ఇదిగో! అనసూయా!... ఓసారి ఇటురా!" అంటూ భార్యని పిలిచాడు రామారావు.**

**"అబ్బా! ఏమిటీ! అసలే పని అవక చస్తుంటే... మీకేం! వూరికే రోడ్లు పట్టుకుని తిరిగి వస్తారు!" అని విసుక్కుంది భర్తపై అనసూయ.**

**"అదికాదోయ్! మన వీధి చివర ఉన్న సావిత్రమ్మ గారు వాళ్ళ దొడ్లో గుమ్మడికాయ కాసిందిట, నేను అటు వైపునుంచి వస్తుంటే పిలిచి ఓ ముక్క ఇచ్చారు నీకు ఇవ్వమని!" అన్నాడు భార్యతో రామారావు.**

"సర్లెండి! అక్కడ పెట్టండి. ఈపూటకి వంట అయిపోయింది. రేపు చూద్దాం." అంది అనసూయ.

"ఇప్పుడు చెయ్యొచ్చుగా! గుమ్మడి పులుసు తిని చాలా రోజులు అయ్యింది...." అన్నాడు ఆశగా రామారావు.

"అబ్బా! ఇప్పటికిప్పుడు అంటే ఎలాగా! దాంట్లోకి చాలా కావాలి. అన్నీ ఉన్నాయో లేవో చూసుకోవాలిగా!" అంది అనసూయ.

"ఏమిలేవో చెప్పు చిటికెలో తెచ్చేస్తా." అన్నాడు రామారావు.

"బెల్లంకిలో, సెనగపిండి కిలో, నాలుగు మునగకాడలు... కొంచం కొత్తిమీర, పెద్దది వద్దుగానీ... చిన్న ఆనపకాయా...తీసుకురండి!" అంది అనసూయ.

"ఏమిటీ! పులుసులోకి కిలో బెల్లం... కిలో సెనగపిండా?... మునగకాడ ఒకటీ ఎంతో తెలుసా?" అన్నాడు కోపంగా రామారావు.

"భలేవారే! అంతా వాడేస్తానా ఏమిటీ!... మళ్ళీ అవసరానికి పడి ఉంటాయని చెప్పా. పులుసు కావాలంటే మునగకాడ తీసుకురండి. నేను పచ్చిది తింటానా ఏమిటీ!" అంది అనసూయ.

"సర్లే! ఆ సంచీ ఇలా పడెయ్!" అన్నాడు రామారావు విసుగ్గా.


"ఇదిగో!...మళ్ళీ అడగలేదని మొహం మాడ్చు కుంటారు పులుసులోకి అప్పడాలు కావాలో... గుమ్మడి వడియాలు... కావాలో చెప్పండి. అప్పటికప్పుడు ఆర్డర్లు వేస్తే నావల్ల కాదు!" అంది అనసూయ.

"అవో రెండూ, ఇవో రెండూ వేయించు." అన్నాడు సంచీ చేతిలోకి తీసుకుంటూ.

"కూరగాయల కొట్టు పక్కనే ఉన్న కిరాణా కొట్టులో ఇంగువ భలే ఎక్కువ వేసి చేస్తాడు అక్కడే తీసుకురండి." అంది అనసూయ.

"ఏమిటీ!" అన్నాడు రామారావు.

"ఏమిటేమిటి! తెలియనట్టే ఆ మెహం!... జేబులోంచి డబ్బులు తియ్యాలంటే మహబాధ.






కంచంలోకి మటుక్కు అన్నీ కావాలి. ఇంకేంటి అప్పడాలు, వడియాలు." అంది అనసూయ.

"చాలా!... ఎన్ని చెప్పావో!..." అన్నాడు రామారావు.

"కూరగాయల కొట్టు తరువాత వీధిలో టైలర్ దగ్గర నా జాకెట్లు వున్నాయి... ఆచేత్తో తెచ్చేయండి." అంది అనసూయ.

"ఇంకా నయం!... కొత్తచీర తెమ్మన్నావు కాదు." అన్నాడు రామారావు.

"మీకు భలే ఆలోచనలు వస్తాయి. కొత్త చీర కట్టుకుని గుమ్మడికాయ పులుసు పెడితే భలే రుచిగా వస్తుంది... మరీ ఖరీదైనది అక్కర లేదు. ఓ రెండు వేలల్లో చూడండి...నాకు ఏ రంగు నప్పుతుందో తెలుసుగా మీకు?" అంది అనసూయ నవ్వుతూ.

"ఇప్పుడే వస్తా! తలుపేసుకో!" అన్నాడు రామారావు.

"సరే! అన్నీ అర్థమయ్యాయా!..." అంది అనసూయ.


"ఆఁ!..." అంటూ బయటకు వెళ్లిన రామా రావు ఐదు నిమిషాల్లో తిరిగి వచ్చేసాడు.


"అదేమిటీ! అప్పుడే వచ్చేసారు... చేతిలో ఏమీ లేవు. పులుసు ఎలా కాచాలి." అంది అనసూయ ఆశ్చర్యంగా.

"అవసరంలేదు!" అన్నాడు దృఢంగా రామారావు.

"ఏం!?" అంది అనసూయ.

"వాళ్ళ గుమ్మడి కాయ ముక్క వాళ్ళకే తిరిగి ఇచ్చేసా!... అంత ఖరీదైన పులుసు నాకు అక్కరలేదు!" అంటూ లోపలకు నడిచాడు రామారావు.






మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక!

## దానా (కిలపర్తి దాలినాయుడు)(సెల్ఫీ)

**తె**లుగు కార్టూన్ లోకంతో 1980 దశకం నుండి ఇష్టాన్ని పెంచు కున్నాను. నేను చదివిన ఆరికతోట హైస్కూల్ అందుకు ప్రేరణ ఇచ్చింది. ఉపాధ్యాయ శిక్షణలో ప్రిన్స్‌పాల్ 'విక్టర్' గారి ప్రోత్సాహం మరిచి పోలేనిది.

1982లో తొలికార్టూన్ 'ఆదివారం' లో అచ్చైనప్పుడు ఆ ఆనందమే వేరు.హాస్యరస పోషణకోసం 50 హాస్య గ్రంథాలు చదివాను.

డా.బియస్.ఎన్.మూర్తిగారు 'దానా' అని నాకు నామకరణం చేసారు. అంతే కాదు... తొలి కార్టూన్ ప్రదర్శన లైన్స్ క్లబ్-సాలూరు వారి ద్వారా 1992లో ఏర్పాటు చేయించారు. ప్రముఖ రచయిత పంతుల జోగారావు గారు సమీక్షించి పత్రికల చిరునామాలిచ్చి పంపమని ప్రోత్సహించారు.


'క్రోక్విల్ హాస్యప్రియ' కార్టూనిస్ట్‌గా గుర్తింపు కార్డునిచ్చి ప్రోత్సాహించిందే కాక 'డైరెక్టరీ' వేసి కార్టూనిస్టుల జాబితాలో చేర్చింది. టి.వి.గారి, జయదేవ్ గారి కార్టూన్లు తొలిపాఠాలు. బాపూ గారి మార్గదర్శకాల చిటికెన వ్రేలుతో ముందుకు నడిచాను. భారతీయ ప్రముఖ కార్టూనిస్ట్ ఆర్.కె.లక్ష్మన్ గారి కార్టూన్లు నాకు ప్రత్యేక ప్రేరణ. ఈ మార్గంలో ఎందరో మిత్రులు తారస పడ్డారు. కొందరు లేఖా మిత్రులైనారు.


'స్వాతి' వారపత్రిక మొదటి బహుమతిని ఇచ్చింది. క్రోక్విల్ హాస్యప్రియ, హాస్యానందం, స్మైల్‌ప్లీజ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, మల్లెతీగ, విపుల, విజయభాను,వంటి పత్రికలు బాగా ప్రోత్సాహించాయి.


నేడు గో.తెలుగు, విశాఖసంస్కృతి, లహరి, ఉత్తరాంధ్రా తెలుగు కార్టూ నిస్టుల సంఘం, ప్రపంచ తెలుగు కార్టూనిస్టుల సంఘం, నేటి 'ఆకాసం' మొదలుకొని సంఘాల, పత్రికల ప్రోత్సాహం మరువలేనిది.డజనకు పైగా అవార్డులు, రివార్డులు పొందాను. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, సాలూరులలో కార్టూన్ ప్రదర్శనలు ఇచ్చాను.


కార్టూన్ ద్వారా తెలుగు పదజాలాభివృద్ధి అనే అంశం పై 'ఏక్షన్ రీసెర్చ్' చేసాను.వార్త 'మొగ్గ'లో ఓ సంవత్సరం పాటు కాలమ్ కూడా నిర్వహించాను. కొందరి మిత్రులతో కంబైండ్ కార్టూన్లు వేసాను.


అన్నింటికీ మించి నా బోధనలో గత మూడుదశాబ్ధాలుగా కార్టూన్ డ్రాయింగ్ ఒక భాగం చేసుకున్నాను. ఉపాధ్యాయ లోకంలో నాకు విశిష్టమైన గుర్తింపు నిచ్చింది కార్టూన్ కళే.


















ప్చ్... మన తాతలు తలెత్తుకొని తిని తిరిగేవారట!
— DANA



రావాలి! రావాలి! A విటమిన్, B విటమిన్ C విటమిన్!! అయిపోతున్నాయి త్వరపడాలి
— DANA



ప్రతిపక్షాల కుట్ర కాదు ఏమీ కాదు... ముందు మీరు ఆ దండ తీసేయండి... తేనె కోసం వస్తున్నట్టున్నాయి!
PARTY OFFICE
P A
— DANA


నువ్వు బస్సు నంబర్ అడిగావా? మావాడు 'పిన్' నంబరు అనుకొని చెప్పడం లేదు
— DANA


అర్ధశతక కవితోత్సవం
50 కవితలు రాసాడట బాబూరావు!
— DANA


ఇదిగో 'గ్రానీ' మీ ఆయన చూస్తున్న భక్తి సినిమాలు...!
— DANA


కవితలు రాయడం ప్రారంభించిన నెలరోజులకే ఇన్ని బిరుదులా!
కవిసింహ... కవి వ్యాఘ్ర... కవి భల్లూక... ఇవన్నీ నాకు వచ్చిన బిరుదులే బావగారు
— DANA


జాం కాయలైనా
దొరికేవి....
— DANA

# గంతకు తగ్గ బొంత

డా.బెల్లంకొండ నాగేశ్వరరావు, 9884429899

**ప్రాథమికం నుండి డిగ్రీ వరకు సుందరం నేను కలిసే చదువుకున్నాం. వాడేమో బలంగా బొద్దుగా ఉండేవాడు... నేనేమో సన్నగా నటుడు రమణారెడ్డిలా ఉండేవాడిని బడిలో అందరు బండోడా అని వాడిని, బక్కోడా అని నన్ను పిలిచేవారు... నేను అరవై కిలోల బరువు, వాడేమో నూట నలభై కిలోల బరువు, నేను ఇద్దరి బిడ్డల తండ్రి అయినప్పటికీ మావాడికి పెళ్ళికాలేదు.**

**వళ్ళు తగ్గడానికి మావాడు తిరగనీ రాష్ట్రంలేదు... వాడని మందుల్లేవు... మొక్కని దేవుడూ లేడు. తన జీవితం ఇలా బ్రహ్మచారిగా మిగిలి పోవలసిందేనా అని నా వద్ద చెప్పుకుని బాధపడుతుండే వాడు. నేను వాడిని ఓదార్చుతూ ఉండేవాడిని.**

**మావాడికి నేను తప్ప మరో స్నేహితుడు లేడు.**

**ఒకరోజు తెల్లవారుతూనే చేతిలో తెలుగు దినపత్రికతో వస్తూనే మావాడు–**

**“ఓరేయ్! ఈవార్త చదివావా?” అన్నాడు.**

“ఏమిటది ?” అన్నాను నేను.

“కలకత్తాలో ఐదు రోజుల్లో వళ్ళు తగ్గిస్తారట రోజుకు రెండు వేల రూపాయలు మాత్రమే అట!”అన్నాడు.

“నువ్వు నాతో రావాలి నీకు హిందీ బాగా వచ్చుకదా?” అన్నాడు.

మరుసటి రోజే ఇద్దరం కలకత్తా డండం విమానాశ్రయంలో దిగాము.


దినపత్రికలో ఆంగ్లంలో ఉన్న చిరునామా టాక్సీ డ్రైవరుకి చూపించి... ఆ ప్రాంతంలోని ఏదైనా లాడ్జికి తీసుకువెళ్ళమని చెప్పాను.

మీటర్ పైన వందరూపాయలు అధికంగా ఇచ్చేలా మాట్లాడుకుని టాక్సీ ఎక్కాము.

లోడోన్ స్ట్రీట్‌లో మారుతి భవన్ అనే లాడ్జి వద్ద ఆగింది టాక్సీ.

మా వాడికి రేపు పదిగంటలకు రావలసిన దిగా వాళ్ళు చెప్పారు.

ఎందుకైనా మంచిదని రెండురోజులకు మాత్రమే రూమ్ తీసుకుని, భోజనం చేసి కాళి ఘట్ చేరుకుని, కాళీమాత దర్శనం చేసుకుని, సాయంత్రానికి ధర్మతల్లాలోని మెట్రో థియేటర్ లో ఇంగ్లీషు సినిమా చూసి... పక్కనే ఉన్న ఏ–టు జడ్ మార్కెట్‌లో షాపింగ్ చేసి... మ్యూజియం,రబింద్రసదన్ మార్గంలో హోటల్ గదికి చేరాము.




రాత్రి మూడు గంటలకే నిద్ర లేచిన మా వాడు నన్ను నిద్రలేపి–

“ఓరేయ్! నాకు ఈసారైనా వళ్ళు తగ్గుతుం దంటావా అందరిలా నాకు పెళ్ళి అవుతుం దంటావా?” అన్నాడు.

వాడి పరిస్థితి అర్థం చేసుకున్న నేను–

“అలా నిరుత్సాహ పడకు! నీకు తప్పకుండా వివాహం జరుగుతుంది!” అన్నాను.

ఉదయం పది గంటలకు... వ్యాయామ ఆఫీస్‌కు వెళ్ళాము. మావాడి పేరు చెపుతూనే అక్కడ ఉన్న అమ్మాయి– “ఆర్డినరియా, స్పెషల్ ట్రీట్ మెంటా?... ఏదికావాలి?...”అన్నది ఇంగ్లీషులో.

“ఆర్డనరీ చాలు!” అన్నాడు మావాడు.

రెండు వేల రూపాయలు తీసుకుని, మా వాడిని హాలులోనికి పంపిస్తూ ఆ యువతి...

“ఇరవై నిమిషాలు మాత్రమే ట్రీట్‌మెంట్ అనంతరం బజర్ మోగుతుంది, లైట్లు వెలుగు తాయి మీరు వెంటనే వెలుపలకురావాలి!” అని మా వాడిని లోనికి పంపి తలుపు గడియవేసి, నన్నువేరే గదిలో కూర్చొబెట్టి...టి.వి.ఆన్ చేసి వెళ్ళింది.

అక్కడ మావాడు పెద్దహాలులో ప్రవేశిం చాడు. వెలుతురు తక్కువగా ఉంది. దూరంగా ఒక యువతి విఠలాచార్య సినిమాలో జయ మాలినిలా నృత్యం చేసే దుస్తులతో నిలబడి మా వాడిని కవ్విస్తుంది. మావాడు ఆ యువతి దగ్గరకు వెళ్ళాలని, పరుగువంటి నడకతో నడవసాగాడు.

మావాడికి అందకుండా పరుగెడుతుంది ఆ యువతి. అలా ఇరవై నిమిషాలు గడిచాయి.

బెల్ మోగడం, లైట్లు వెలగడంతో తడబడే అడుగులతో మావాడు నా వద్దకు వచ్చి బాటిల్ నీళ్ళుతాగాడు.

ఈ ఆట ఏమిటో నాకు అర్థంకాలేదు.

మరునాడు మరలా అక్కడకువెళ్ళాము. ఈసారి మావాడు స్పెషల్ ట్రీట్‌మెంట్ కావాలన్నాడు. మూడువేలు కట్టించుకుని మరలా అదే హాలులోనికి పంపించారు మావాడిని.

నేను గదిలో టి.వి.ముందుకూర్చోని చూడసాగాను.

అక్కడ మావాడు గదిలో అడుగు పెడుతూనే వీపు పైన బలంగా చేతి దెబ్బ పడింది. అదిరిపడిన మా వాడు వెను తిరిగి చూస్తే అక్కడ చేతికర్రతో  మీసం తిప్పుతూ– "ప్రాణాలపైన ఆశ ఉంటే నాకు దొరక కుండా పరిగెత్తు!" అన్నాడు వస్తాదు.

ఆ మాట వింటూనే ధనస్సు నుండి వెలువడిన శరంలా మావాడు ఆ క్యూమార్గంలో పరుగుతీయసాగాడు మావాడు, మావాడిని తరమ సాగాడు ఆ వస్తాదు.

బహుశా మా వాడిని ఇలా ఆగకుండా పరిగెత్తించడం కొరకు ఇలా చేస్తున్నారని నేను అనుకున్నాను.

ఇరవైనిమిషాల అనంతరం వెలుపలకు వచ్చి– "ఒరేయ్!... స్పెషల్ అంటే నిన్న కనిపించిన జయమాలిని కంటే గొప్పగా ఈ రోజు సిల్కుస్మిత లేక జ్యోతిలక్ష్మి కనిపిస్తుందనుకున్నాను...కానీ ఇలా వెంటపడి తంతారని అనుకోలేదు!"అంటుండగానే వాడి సెల్‌ఫోను మోగింది.

ఆన్ చేసి చెవిదగ్గర పెట్టుకోగానే మావాడి ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

ఫోన్ ఆఫ్ చేసి.. నన్ను ఎత్తుకుని సంతోషంగా గెంతులు వేయ సాగాడు.

"ఒరేయ్! కిందికి దించరా ఏం జరిగింది? ఎందుకింత ఆనందం?" అన్నాను.

"నాకు పెళ్ళి కుదిరింది. మరో నాలుగు రోజుల్లో పెళ్ళి!' అన్నాడు.


ఆ సాయంత్రం మాఊరు చేరాము. నన్ను ఇంటిదగ్గర వదిలి... వాడు వెళ్ళిపోయాడు.

మావాడి పెళ్ళిరోజు ఉదయమే...నా చిన్న కొడుక్కి జ్వరం రావడంతో వాడిని హాస్పిటల్లో చేర్పించి... ఆలస్యంగా పెళ్ళికి వెళ్ళాను.

పెళ్ళిపీటలపైన వారిని చూస్తూనే  కొయ్యబారిపోయాను.

తేరుకునేలోపే తలతిరగడంతో ఆసరాగా అక్కడమండపానికి కట్టి ఉన్న అరటిచెట్టును పట్టుకున్నాను.

మావాడు నూటనలభై కేజీలే కానీ పెళ్ళికుమార్తె నూటఎనభై కేజీలపైగా ఉంటుంది.




# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు
**ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

## ఈ నెల అంశం- అవమానం

నిర్వహణ: **లాల్**



























"సీనియర్ మోస్ట్"యున మీరు కాకుండా... అనుభవం లేని కొత్త కుర్రాడు 'పార్టీ ప్రెసిడెంట్' అవడం... మీకెలా అనిపిస్తోంది సార్..!?
"సమ్-ఎక్స్" పార్టీ కార్యాలయ
ఈ పార్టీలో ఇంకా ఉండాలనుకుంటు-న్నారా..!?
కొత్త పార్టీ పెట్టే ఆలోచనేమైనా ఉందా సార్..!?



ఘోరమైన అవమానం మామగారూ... మరో ఒక బిస్కెట్టేనా?!
GOLD



పిల్లలకి పెట్టే గ్రుడ్లు రోజూ తింటున్నాడనే కదా! సస్పెండైతే మళ్లీ చేరాడీ మేష్టారు... అవమానంతో మారాలిగా! - అదే తంతు!!
DEO


మీ యావిడా, మా యావిడా చక్కగా ... రెండు చేతులా సంపాదిస్తూ సంసారం నడుపుతున్నారు... ఈ పనులు చేయడం లో మనకి అవమానమేముంది చెప్పండి తమ్ముడూ?


అవమానించినోడు చావాలనుకోవడం తప్పురా
ఎన్నో మూగజీవాలు ఎందరో మనుషుల ప్రాణాలు కాపాడాయి
వాటిని చూసైనా మనం మారాలి
అవమానించినోడే అభినందించేలా ఎదగాలి
Laxman Golkonda


అత్తామామ ఎవరు లేకపోతే.. నాకెంత అవమానం - అందుకే వచ్చేశాను!
విడాకులు


మీకు జనం దండాలు పెట్టి, దండలేసి స్వాగతించడం లేదని అవమానంగా భావించకండి మినిస్టర్ గారు.. మనం వచ్చింది చావు పరామర్శకి.....


ఇహ మీతో పనిలేదు. అవమానంలా భావించక వేరే పనిలో చేరండి.

Reverse Gear

# వెనక్కి వెళ్ళే కథలు


గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969

## నేటి వేలంటైన్

**"అదేంట్రా మధూ!... మరీ దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్? అయినా నువ్వు ఆ అమ్మాయిని పదకొండు గంటలకి... అంటే ఆమె పెళ్లి చేసుకునే ముహూర్తానికి ఒక గంట ముందు రమ్మన్నావ్ కదా? వస్తుందంటావా?" డౌటుగా అడిగాడు.**

**"వస్తే మంచిదే... రాకపోతే ఆలోచిద్దాంలే!" అన్నాడు ఏదో ఆలోచిస్తున్నట్టు.**

**"సరే సరే... ఆ అమ్మాయి వస్తే ఏం చేయాలని?" అడిగాడు.**



"వచ్చినప్పుడు కదా... చూద్దాంలే. అయినా గంటలో వెళ్లి పెట్టుకుని, బాగా చదువుకున్న వాడిని, వాళ్ళ నాన్న ఎన్నో రకాలుగా ఆలోచించీ... ఎన్నో ఎంక్వయిరీలు చేసి చూసిన అబ్బాయిని కాదని, చదువు, ఉద్యోగం, బాధ్యత బందీలేని నాలాంటి ఆవారాగాడి కోసం చచ్చినా రాదు. పైగా పోల్‌లా ఎదిగినా, లైఫ్‌లో ఒక గోల్ లేని వాడిని కోరి వస్తుందంటావా? లలిత మరీ అంత మందబుద్ధి కాదు కనుక, వంద శాతం రాదని డౌట్‌గా ఉంది." ఆవదం మొహంతో అన్నాడు.

"అలా అంటావేంటి! ఆ అమ్మాయి కోసం, రోజూ ఆమె బస్సెక్కే బస్టాండు వెంటా, ఆ అమ్మాయి ఎక్కే ఆటోల వెంటా పడి, ఆమె ఎక్కడకి పోతే అక్కడికెళ్ళి... ఆమె వెనకబడి, వెంట బడి ప్రేమించావ్. ఆ అమ్మాయి కూడా నిన్ను నమ్మి నీ బైకెక్కి, సినిమాలకీ, షికారులకి, పార్కులకి, బీచ్‌లకి... ఇలా చెప్పుకుంటూ పోతే అడ్డమైన చోట్లకి వచ్చి నిన్ను ప్రేమించింది. ఇప్పుడా పెళ్లి కాదని ఆ అమ్మాయి నీ కోసం వస్తే... మీరు తుళ్ళుతూ వెళ్లి శుభ్రంగా ఏ గుళ్ళోనో పెళ్లి చేసుకోండి... తర్వాత మంచి జీవితం ప్రారంభించండి!" అన్నాడు.

"నీలాంటి స్నేహితుడు పక్కనుంటే, నాలో ధైర్యం చిక్కబడుతోంది. ఒకవేళ లలిత వస్తే, నువ్వు కూడా నాతో రావాలి మరి!" అన్నాడు మధు, కాస్త భయంగా.

"సరేలే తప్పుతుందా! నీ ప్రేమ ముందుకు వెళ్లడానికి సహకరిస్తా! వస్తా!!" అన్నాడు గిరి.

ఇంతలో మధు ఫోన్ మోగడంతో భయం భయంగా ఫోన్ వంక చూసి... "లలితే ఫోన్ చేస్తుంది" అన్నాడు.

"వెర్రి మొహం వేసుకు చూడ్డం ఆపి, ముందా ఫోన్ ఎత్తు!" అన్నాడు.

ఎత్తగానే– "మధూ! నేను దగ్గరలోనే ఉన్నా. నువ్వు ఆ పాత బస్టాండ్ బడ్డీ కొట్టు దగ్గరే ఉన్నావా?" అడిగింది కాస్త కంగారుగా.

"లేదు! నేను గిరి వాళ్ళ ఇంట్లో ఉన్నాను. ఇద్దరం, బంగీ జంప్ చేసినంత వేగంగా బండి మీదక్కడకొచ్చేస్తాం. నువ్వెలా వస్తున్నావ్?"

"నీకు ఒక తోక ఉన్నట్టే... నాకూ కూడా ఒక తోక ఉంది. ఆ తోక ఫ్రెండ్ స్కూటీ మీద వస్తున్నాను. ఎవరూ చూడకుండా, పెళ్ళికి ఒక గంట ఉందనగా, ఎన్నో తంటాలు పడి, భయ పడి ఇలా బయటపడాల్సి వచ్చింది...నువ్ రెడీగా ఉండు! ఎక్కడికైనా వెళ్ళిపోదాం.నేను ఆల్రెడీ దగ్గరకు వచ్చేసాను!" ఆమె ఫోన్ పెట్టేసింది.

కాస్త భయంగా, బెంగగా... "ఇదేమిటిరా! లలితది కూడా మందబుద్ధేనా! పైగా ధైర్యం ఎక్కువే, నేను రాదనుకున్నాను,వచ్చేస్తోంది!" కాస్త కంగారుగా అన్నాడు.

"మరి ఇంకేం...పదా! వెళ్దాం. భయపడకు నేనున్నాను కదా?" అన్నాడు.

మధు బండి స్టార్ట్ చేశాడు. ఇద్దరు కలిసి, అప్పటికే లలిత వెయిట్ చేస్తున్న పాత బడ్డీ కొట్టు దగ్గరికి వెళ్లారు. బడ్డీ కొట్టు మూసి ఉంది. ఆ బడ్డీకొట్టు వెనకాల ఇద్దరూ కలుసుకున్నారు.

"మలబద్ధకం మనిషిలా ఏంటా చూపు?...

పద ఎక్కడికైనా వెళ్ళి పెళ్లి చేసుకుని, ఆ తర్వాత రూమ్ తీసుకుని... ఆ తర్వాత నువ్వు చిన్న ఉద్యోగం చూసుకుని, మనం మన జీవితం స్టార్ట్ చేయాలి." అంది లలిత.

"ఇప్పుడు మనం పెళ్లి చేసుకుంటే, నిన్ను తీసుకెళ్లి ఎక్కడో చిన్న గదిలో ఉంచి, నేనేదో చిన్న ఉద్యోగం చేస్తూ, జీవితం కాగితం పడవలా సాఫీగా సాగిపోతుందనుకోవచ్చు. కానీ ఆ పడవ నాని పోతుందని గ్రహించం. వచ్చే ఆ ముష్టి జీతంతో నానా పీత కష్టాలూ పడాలి... ఇవన్నీ సినిమాలో సరదాగా కనిపిస్తాయ్ కానీ, జీవితంలో బురదలో దిగినట్టు అనిపిస్తాయ్. పైగా, పంజరంలో చిలకలాంటి నిన్ను తీసుకెళ్లి, పందెంపుంజులా కష్ట పెట్టలేను. ఆ ధైర్యం చేయలేకపోతున్నాను...పైగా మీ నాన్నగారి పరువు అంతా పోతుంది... ఆయన మంచి మనిషి, నువ్ ఈ తప్పు చేస్తే ఆయన తట్టుకోలేరు. పెళ్లి ఇంత దగ్గరకు వచ్చేసాక నేను రమ్మనడం... నువ్వు ఇలా వచ్చేయడం... నేను తీసుకెళ్లడం పద్ధతి కాదు! చాలా తప్పు! నా ఆత్మ సాక్షి ఒప్పుకోవడం లేదు. నేను ఈ పని చేయలేను!" నేల చూపులు చూస్తూ అన్నాడు.

"నేను నిన్ను మెచ్చుకోవాలో... చచ్చు వెధవ నాలో అర్థం కావడం లేదు.... ఒక ఆడపిల్ల వచ్చి లేపుకెళ్ళమంటే... లేడిపిల్లలా గంతులేసి లేపుకెళ్ళకుండా... లేకి కబుర్లు చెప్పి లేపనం పూస్తున్నావ్! నన్ను ఇంతవరకు తీసుకొచ్చి మళ్ళీ వెనక్కి వెళ్ళిపోమంటున్నావ్! ఒరియా సినిమాని అరవ సబ్‌టైటిల్స్‌తో చూసినట్టు... నాకేం అర్థం కావడం లేదు. పైగా మా నాన్న పరువు గురించి ఆలోచిస్తున్న నిన్ను... ఎలా అర్థం చేసుకోవాలో తెలియట్లేదు... ఏమైనా నువ్వు అనేది కూడా నిజమే! ఈ పెళ్లి ఆగితే ఆయన గుండాగిపోవచ్చు...ఎందుకంటే, ఇప్పటికే ఒక స్టంట్ వేశారు. ఈ వార్త తట్టుకునే స్ట్రెంగ్త్ ఆయన గుండెకు లేదు. సరే నేను వెనక్కి వెళ్ళిపోతున్నాను!" అంది.

తల ఊపి కళ్ళు తుడుచుకున్నాడు.

ఆమె వెంటనే ఇటు తిరిగిపోయి... "అలా ఏడవకు, నాకూ ఏడుపొస్తోంది. అలా ఏడిస్తే నా మేకప్ పోతుంది!" అని అతని వైపు చూడకుండా స్కూటీ ఎక్కి వెళ్లిపోయింది.


తర్వాత గిరి, మధు వంక చూస్తూ...


"బాధపడకురా! నువ్వు పెద్ద తరహాగా ఆలోచించి ఆమెని వెనక్కి పంపేసావ్! గ్రేట్!... నువ్వు అన్నట్టు ఈ ప్రేమలు, లేచిపోయి పెళ్లి చేసుకోవడాలూ సినిమాలో బాగుంటాయి గాని... నిజ జీవితంలోకి వస్తే తడిసి పోపెడు అయిపోతుంది. ఎంతకాలం, అయినా కష్టాలన్నీ నెత్తి మీదకు వస్తుంటాయి. కాబట్టి నువ్వు అన్నదే కరెక్ట్. కానీ నీలాంటి ప్రేమికులు ఈ రోజుల్లో ఎంతో తక్కువమంది. నీ త్యాగం..." అని గిరి ఇంకేదో చెప్పేంతలో...

"ఇక పొగడ్తలు ఆపు! నేను అమ్మాయిని వెనక్కి వెళ్ళిపోమన్నది అందుకు కాదు. నేను ఆమెతో లేచిపోయి, బాధ్యతలు నెత్తిమీద వేసుకుని, ఆమెని పోషిస్తూ కూర్చుంటే... నా సరదాలు, షికార్లు ఏమైపోవాలి? నా వల్ల కాదు! ఏదో సరదాగా ఒక అమ్మాయి నాతో ఉంటే బాగుండు అనిపించింది. లలిత అందంగా ఉంది కదా అని వెంట పడితే, ఆమె మాలోకంలా నా వల్లో పడిపోయింది... టైం పాస్ కోసం సినిమాలు, బీచ్లు వగైరా అంటూ సరదాగా తిరిగాను. పెళ్లి కుదిరితే చేసుకుపోవాలి కానీ, నన్ను పెళ్లి చేసుకోమంటుందేంటి కర్మ!" అన్నాడు వ్యంగ్యంగా నవ్వుతూ.

"మరి ఇప్పుడు ఏం చేద్దామని?"

"ఏం చేయడం ఏంటి?... అది వెనక్కి వెళ్ళి పెళ్లి చేసుకుని హాయిగా ఉంటుంది. నా మానాన నేను హాయిగా తిరిగి... సినిమాలు చూస్తూ, వేరే కొత్త అమ్మాయిని చూసుకుని, గర్ల్ ఫ్రెండ్ చేసుకుని, దాంతో కూడా షికార్లు చేసి లైఫ్ ఎంజాయ్ చేయడమే!..." అన్నాడు మహాతెలిగ్గా నేటి ప్రేమికుడు!






ఈ నెల రచయితలు: ✦ శ్రీకాంత్ అవధానుల ✦ హిమబిందు రామకృష్ణ ✦ చిత్తూరు సుజాత

## పధ్నాల్గవ సీన్– చిత్తూరు సుజాత

(గత సంచిక తరువాయి)

"అయ్యో మీలాంటి గౌరవమైన వాళ్ల పేర్లు ఎందుకు తలుస్తామండి. ఏదో మా సినిమా విషయాలు అవి" వినయంగా అన్నాడు శేషాచలం.

"గేంది?! నువ్వు సిన్మాలు తీస్తవ్?"

"అవును!"

"అంటే గీ ఆక్టింగ్ సేసేటోళ్లకి మస్తు పైసల్ ఇస్తావ్?"

"మస్తు... అంటే ఇప్పుడు మస్తు కాదనుకోండి... సినిమాకి అవార్డు వస్తుంది కదా అప్పుడు..." అన్నాడు శేషాచలం కాస్త భయం భయంగా నవ్వుతూ.

ఆ మాటతో ఉబ్బితబ్బిబ్బయి... "అరే అన్నా!... మా చాముండి వదిన నీ గురించి చెప్తాంటే ఏదో హౌలాగానివనుకున్న! నీకింత ట్యాలెంట్ ఉన్నదని సమజ్ గాలే... అట్లనే మా ప్రతిభ ట్యాలెంట్ గూడ్క నీ సైన్మాలో సూపీరాదే..." అంది మురిసిపోతూ.

హౌలాగాడు అనగానే గతుక్కుమన్న శేషాచలం కూడా తన టాలెంట్ గుర్తించిందన్న ఆనందంతో...

"హమ్మయ్యా! ఏకనాథం కెమెరా రెడీ చేసుకో!" అని ఫోన్ పెట్టేసాడు.

అది గుర్తొచ్చి... ఆ సంతోషంలో తను ఉంటే ఆ డైనోసార్ అలా చేసింది ఏంటి? ఇది కలయినా సరే... ఫ్యూచర్లో ఇలా జరగకూడదు అనుకుంటూ చాముండేశ్వరి వాళ్ళ ఇంటి వైపు బయలుదేరాడు.

అక్కడికి వెళ్లేసరికి ఏకనాథం కెమెరాతో రెడీగా ఉన్నాడు.

"ఇక్కడేమిటి?" అడిగాడు.

"లోపల శబ్దాలు వినండి. హత్య జరగబోతుంది!"

శేషాచలం వారగా తీసిన తలుపులకి చెవి ఆనిచ్చాడు.

### ఫ్లాష్‌బ్యాక్

శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో...

"కాల్చమాక,కాల్చమాక" బ్రతిమిలాడుతోంది చాముండేశ్వరి.

"నో! ఇక నావల్ల కాదు... నీ ఆగడాలు మితి మీరి పోతున్నాయి" చాముండేశ్వరి భర్త గొంతు.

"గట్లనమాకయ్యా!... ఈ పాలికి యిడిసి పెట్టు!"

"నో! కాల్చేస్తాను!!"

"వద్దయ్యో..." చాముండేశ్వరి గావు కేక.

వెంటనే లోపల నుంచి మంటలు పొగలు.

భయంతో దడేలు మని తలుపు తీసుకొని లోపలికి ప్రవేశించాడు శేషాచలం.

కెమెరాతో రెడీగా ఏకనాథం.

చాముండేశ్వరి మొగుడి జుట్టు పట్టుకొని లాగుతూ...

"పెనిమిటి...యాంది ఇట్లా చేస్తా ఉన్నావు! ఎంత కట్టపడి ఈ సినీమా కత రాసుందాను. తాగి తాగి నీ బుర్ర కరాబైందా యాంది? మన మగేస్ గాడు అల్లా పతిభతో జట్టు గట్టి

డ్యాన్సింగులు సేస్తావుంటే సూడాలని నే నీ కత తయ్యారు జేస్తావుంటే బుగ్గిపాలు సేసేసావే... మంచిగ ఒక పాలైనా యోచన జైలేవాయాంది.. అట్ల అంటించ బాకు .....ఆగు..." అంటూ ఏడుస్తోంది.

ఎంత కష్టపడి రాసిందో భోగిమంట అంత కుప్పగా ఆమె కాగితాలు మండుతున్నాయి.

"నోణ ఇంకా నా వల్ల కాదు నీ ఆగడాలు మితిమీరి పోతున్నాయి చాముండేశ్వరి భర్త జుట్టు లాగుతూ అరుస్తున్నాడు.

చాముండేశ్వరి కూడా భర్త జుట్టు పట్టుకుని గుంజుతూ

అప్పటికే మంటల్లో పడి కాలిపోతున్న కాగితాలను చూస్తూ..

"అయ్యో! సినేమా కతనంతా నుసి సేసేసినావు కదరా తాగుబోతు సచ్చినాడా.. ఎంత బ్రమగా రాసుకున్నాను.

## పదిహేనవ సీన్– సుస్మిత 'వృషాధిప'

"నాకున్న గ్యానంతో సినీమా కత గీకేసి ఆ శేశాశలాన్ని బాగా ఉబ్బేసి సినీమా అయిపోయి నాక ఆ ఆసకారు బగుమానం ఏదో గుంజుకుందామనుకుంటే అంతా బుగ్గిపాలు సేసేసినావు కదయా.." ఆ మాట వినగానే గతుక్కుమన్నాడు శేషాచలం.

"అమ్మో... అమ్మో ఎంత ప్లాన్ చేసింది ఏకనాధం గారూ... ఈ డైనోసర్... ఏకంగా స్క్రిప్ట్ మార్చేసి నా ఆస్కార్‌కే ఎసరు పెట్టేద్దా మనుకుంది."

"ఆవిడ అనుకున్నా, అది జరగలేదు కదండీ.... ఇక్కడ జరిగింది



అంతా నా కెమెరాలో బంధించేసాను... మన సినిమాలో ఎక్కడోచోట వాడేద్దాం!" అని చచ్చు సలహా ఒకటి పడేసాడు శేషాచలానికి.

అక్కడ జరిగింది వాళ్ళకి తెలియనట్టు... "ఏమైంది చెల్లెమ్మ... ఏమిటా మంటలు?" అని అడిగాడు శేషాచలం.

శేషాచలాన్ని చూసి గతుక్కుమన్న చాముండేశ్వరి... "ఆ ఏం లేదన్నయ్య!...ఏవో ఆ మగేషుగాని కాగితాలు కాల్జేసినాడు ఈయన. దానికే ఈ లొల్లి!" అని కవర్ చేసేసింది.

కానీ మనసులో...

'అమ్మో... గీనికి గాని నాను ఎటను కున్నానో తెలిస్తే సినిమా ఏందో తెల్వదు గాని, పూటకో సీర మార్సెసి పాపులరు అయి పోవా లన్నా నాకు కల అట్లనే ఉండిపోతాది!' అనుకుని ఒక వెర్రి నవ్వు వాళ్ళ మోహన్న పడేసింది.

అక్కడ నుండి బయట పడి...

"ఏకనాథం గారు, మన సినిమా త్వరగా మొదలెట్టకపోతే మొదటికే మోసం వచ్చేలా ఉంది. ఎందుకైనా మంచిది నా బౌండు స్క్రిప్టు ఇంకొక కాపీ కూడా తీసుకుని పెట్టుకుంటాను, అలాగే...అందరిని ఈ రోజు సాయంత్రం 7 గంటలకు మా ఇంట్లో మీటింగ్‌కి రమ్మని చెప్పండి, నేను ఇంటికి వెళ్తాను... అందరూ వచ్చాక ఒక మాట అనుకుని ఇక సినిమా మొదట్టేయడమే తరువాయి!" అని చెప్పి ఇంటికి బయలుదేరాడు శేషాచలం.




అందరూ వచ్చారు కానీ ఇంకా మహేష్, రమేష్ రాకపోవడంతో శేషచలానికి పిచ్చ కోపం వచ్చేసింది.

ఫోన్ తీసి ఇద్దరికీ చెయ్యబోయేవాడల్లా కాలింగ్ బెల్ సౌండ్ విని ఆగిపోయాడు.

రమేష్, మహేష్ వచ్చి మొహం చూసుకుని ఇద్దరు చెరో వైపు వెళ్లి కూర్చున్నారు.

ప్రతిభని పలకరిద్దామని అనుకున్న వాడల్లా తన పక్కనే కూర్చున్న వాళ్ళమ్మ పోచమ్మని చూసి దడుచుకుని వెళ్లి సైలెంట్‌గా చాముండేశ్వరి పక్కన సెటిల్ అయిపోయాడు.

రమేష్ మాత్రం ఓర చూపుతో ప్రతిభని చూస్తూనే ఉన్నాడు.

అది పసిగట్టిన పోచమ్మ...

"ఏందిరో, గట్ల సూస్తున్నావ్... గుడ్లు పీకి సేతిలో పెడతా, ఎందనుకుంటున్నావో ఏమో" అని కంచుకంఠంతో అనేసరికి అందరూ దడుచుకు చచ్చారు.

ఒక నిముషానికి తేరుకున్న శేషాచలం–

"చూడండి! నేను అనుకున్నదాని బట్టి ఇప్పటికే ఆలస్యం అవుతోంది కాబట్టి ఎలా అయినా ఇంకొక 15 రోజుల్లో సినిమా తీయడం ప్రారంభిస్తాను.... కాబట్టి అందరూ మీ కాస్ట్యూమ్ రెడీ చేసుకుని ఉండండి!" అని చెప్పాడు.


"మీ సినీమా ఏందో తెల్వదు గాని... మా మగేషు గానికి మాత్రం సదువులో ఆటంకం రానియకండి... అసలే ఆడు సదివేది అంతంత మాత్రం...మల్లి ఈ సినీమా మోజులో పడితే ఆడి బతుకేటైపోతాది?..." అని వాపోయింది చాముండేశ్వరి.

"ఏందమ్మో! మీ పిల్లగాడు ఒక్కడే సదువు తుంటే... మా అమ్మాయి గోళ్లు గిల్లుకుం టుందా?" అని మళ్ళీ తన కంచు కంఠం మోగించింది పోచమ్మ.

వెంటనే శేషాచలం కలుగచేసుకుని–

"చూడండి!... వాళ్ళ చదువులకి ఏ ఢోకా లేదు!... వాళ్ళ చదువులకి ఇబ్బంది లేకుండా షూటింగ్ అవుతుంది కాబట్టి మీరు నేను చెప్పింది చెప్పినట్టు చేస్తే చాలు... మీ సొంత తెలివి తేటలు ఉపయోగించకుండా!" అని చాముండేశ్వరి వైపు చూస్తూ చెప్పాడు.






## పదహారవ సీన్– అగస్త్యప్రగడ సత్య

శేషాచలం మాటల్లో అర్థం వెంటనే గ్రహించిన చాముండి, ఒక్కసారి గుర్రుగా చూసిందతని వైపు.

"ఈయాల నా ఎరుక మీద ఎకసెకాలు జేస్తా ఉండ్యావు! నువు జెప్తా ఉంటే ఇనుకోనికి మాకు లెక్క ఏందన్నా ఇస్తున్నావా ఏంది? నా పిలగోడు పెద్ద వీరో అయినంక నువ్వే నాకాడ ఇసయాలు తెల్సుకోనీకి రావా యట్టా! జుట్టు పోలిగాని లెక్క పతి పని నేన్జేచ్చా... నేన్జేచ్చా ... అని లగెత్తుడాయిపాయ... సూత్తా నీ యవ్వారం! యా పొద్దు యఱ్ఱగడ్డ దిని ఏడుస్తా వుండ్యా మొగం!'... మనసులోనే అనుకుంది. పైకి మాత్రం...

"సమర్థైందా బిడ్డా?... పద! పద..." అంటూ కొడుకు మహేష్‌ని వెంటబెట్టుకుని బయటకి నడిచింది.

శేషాచలం మొదట ఆమె ప్రవర్తనకి విస్తుబోయినా– 'షూటింగ్ మొదలయ్యాకా చూద్దాం లే!' అనుకున్నాడు.

వెంటనే అందరి వంకా చూస్తూ...

"పేకప్!" అన్నాడు. ఇప్పట్నుంచే షూటింగ్ భాష అందరికీ అలవాటు చేయడం మంచిదన్న ఉద్దేశంతో.

కానీ... ఆ పదానికి అర్థం తెలియక హీరో హీరోయిన్ల తల్లి తండ్రులూ, అర్థం తెలిసినా షూటింగేదీ మొదలవకుండానే అలా ఎందుకంటున్నాడో తెలీక నాయికా, నాయక, ప్రతినాయకాదులూ... తెల్లబోయి చూశారు.

అప్పుడు ఆ పదాన్ని తనెందుకు వాడాడో వివరించి చెప్పేసరికి, అందరూ ఎటు వాళ్ళటు కదిలారు.

మర్నాడు మధ్యాహ్నం స్క్రిప్టు చూసుకుంటున్న శేషాచలం ఫోన్లో మెసేజ్ సౌండ్ వినిపించింది.

ఎవరా?... అని చూస్తే షాపింగ్‌కి వెళ్ళిన కాంతం "ఇంట్లోనే ఉన్నారా?" అని మెసేజ్ చేసింది.

"నేనెక్కడికి పోతానే నిన్ను వదిలి..." అని కాస్త సరసంగా "నిన్ను వదిలి నేనుపోలేనులే అది నీకు తెలుసులే...." అని ఓ పాత పాటలో పదాలు మార్చి మెసేజ్ పెట్టాడు. లవ్ ఎమోజీలు కూడా పంపాడు.

కాంతం వెంటనే "ఓ గంటలో ఇంట్లో ఉంటా... ఎటూ వెళ్ళకండి మీతో అర్జంట్‌గా ఒక విషయం చెప్పాలి" అని మరో మెసేజ్ పంపింది..

ఏమై ఉంటుందా అని అలోచిస్తూ తీరిగ్గా స్క్రిప్టు సరిచూస్తూ ఉన్నాడు శేషాచలం.

ఇంతలో దభ్ అని తలుపు తీసిన శబ్దం!

వెంటనే బైరావి, రమేష్ అతని ప్రమేయం లేకుండా లోపలికి జొరబడ్డం అయిపోయింది.

వస్తూనే తన కీబోర్డ్ వాయించడం మొదలు పెట్టాడు బైరావి.



మొదట దానిలో నుండి పిల్లి కూతలు... తీతువుపిట్ట స్వరాలు వినబడ్డాయి... క్రమంగా ఎవరికీ అంతు చిక్కని వ్యాధిలాగా అర్థం కాని రాగాలాపన, దానితో పాటూ అతని ప్రేలాపనో, ఆలాపనో తెలియని పదాలు వచ్చాయి అతని నోటివెంట.


అవేమి పదాలో అర్థం కాక రమేష్‌ని అడుగుదామని పక్కకి తిరిగి చూశాడు. అప్పటికే రమేష్ సగం అర్ నారాయణమూర్తిలాగ, సగం బోనాలలో పోతురాజులాగా వీరంగం అడేస్తున్నాడు. ఒకపక్క బైరావి పాట, మరోపక్క రమేష్ ఆట...

రెండు గంటలు అయిపోయింది కాంతం ఇంకా రాలేదేమిటి?... అన్న ఆతృత కలసి శేషాచాలానికి ఎప్పుడూ కంట్రోల్‌లో ఉండే రక్తపోటు ఒక్కసారిగా అమాంతం పెరిగిపోయి సోఫాలో కూలబడిపోయాడు.

అలా పడిపోయిన శేషాచలాన్ని చూసిన మిగిలిన ఇద్దరికీ ఏమిచెయ్యాలో తోచక బిక్క మొహం వేసి దూరంగా నిలబడ్డారు.

అప్పుడే కాంతం లోపలికి ప్రవేశించి ఏమి జరిగిందో అర్థం కాక గబగబా మంచినీళ్ళు తెచ్చి తాగించింది.

కొద్దిగా నీళ్ళు తాగి స్తిమితపడి... వాళ్ళని పిలిచి... అసలు మీరు చేసింది ఏమిటో నాకు ఒక్కముక్క అర్థం ఐతే నా చెప్పుతో నేనే కొట్టుకుంటాను అని బుజ్జగిస్తున్నట్లు అడిగాడు ఇద్దర్నీ!




వెంటనే బైరావి ఉత్సాహం పుంజుకుంటూ ఈసారి కాస్త పదాలు అర్థం అయ్యేటట్లు నింపాదిగా పాడసాగాడు.

"ఓ చెల్లెమ్మా.... నీవే నా కళ్ళమ్మా....
నీకోసం పానీ పూరీ తెచ్చానమ్మా...
నువ్వెప్పుడూ దహీపూరీ లా చల్లగ
ఉండాలమ్మా...
అక్కుపక్షి లాంటి అన్నను నేను
దేగ లాగ నిన్ను కాపాడతాను...
నీ పాదం మీద పెద్ద నల్ల మచ్చనై నేను
చెల్లెమ్మా...నిన్ను ఎప్పుడూ సతాయిస్తుంటా
నమ్మా చెల్లెమ్మా..."


పాటవిన్న శేషాచాలానికి కడుపులో దేవినట్టై రమేష్ వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

వెంటనే రమేష్– "మొన్న మీరు నాతో మ్యూజిక్ డైరెక్టర్‌గా ఈయన్ని పెడితే ఎలా ఉంటుంది అని ఆలోచించారుగా... పనిలో పని నేనే పాట రాసి ఆయనకి ఇస్తే ఆయనిలా ట్యూన్ చేశారు." అని చెప్పాడు.

"అమ్మో! వీళ్ళనిలా వదిలేస్తే ఆస్కార్ అవార్డుని తలో ముక్కా పంచేసుకునేలా ఉన్నారే!" అని భయపడి..."అసలు ఈ చెల్లెమ్మ సెంటిమెంట్ ఏమిటిరా బాబూ నీకు? ఆ ప్రతిభ నీకు ఎప్పుడైనా రాఖీ కట్టిందా ఏమిటి?" అని అనుమానంగా అడిగాడు.

"ఓ అదా సార్! నాకు ప్రతిభతో ఎలాగైనా ఒకపాట మొత్తం చేయాలనుంది. హీరో కాకపోతే పాట ఇవ్వరేమో అని ఇలా ప్లాన్ చేశా!" అన్నాడు.

వాడి అతి తెలివి తేటలను చూసి నవ్వాలో, ఏడవాలో అర్థం కాక వర్రీ మొహం పెట్టాడు డైరెక్టర్ శేషాచలం. **(సశేషం)**



# ఇల్లాగైతే... ఎల్లాగయ్యా!

పి.ఎల్.ఎన్.మంగారత్నం, 9701426788.

**అది కర్నూలు జిల్లాలోని .. కోసిగి బస్టాండ్.**

**సమయం... ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాలు.**

**అప్పుడే స్టాండులోకి 'ఊరుకుంద' గ్రామంకు పోయే బస్సు వచ్చి ఆగింది.**

**అలా ఆగిందో! లేదో... అప్పటికే ఎదురుచూస్తున్న జనాలు ఒక్కసారిగా మీద పడ్డారు. ఆడవాళ్లకు ఉచిత బస్సు సౌకర్యం వచ్చినప్పటి నుంచీ ప్రయాణాలూ, పుణ్యక్షేత్ర సందర్శనాలూ ఎక్కువ అయిపోయాయి.**

**ఇన్నాళ్ళూ ఆర్థిక అసమానతలతో ఉన్నవాళ్ళు ఈ రోజు ముందుకు వస్తున్నారు.**

**కొందరు ఆడవాళ్ళు పదిమంది జట్టుగా కలిసి వెళ్లి... ఇన్నాళ్ళూ చూడలేనివి అన్నీ, కలిసి చూసి వచ్చేస్తున్నారు. ఇంటివాళ్లతో సంబంధం లేకుండా.**

**ఆ రోజు శనివారం కావడంతో...అన్ని దేవాలయాల్లాగే ఏజన్సీలోని 'ఊరుకుంద' లో ఉన్న 'ఈరన్న స్వామి' దేవాలయానికి కూడా జనాలు పోటెత్తుతున్నారు.**

వాళ్ళలో సన్నగా రివటలా ఉన్న వీరేశం, పరిగెత్తుకుంటూ వెళ్లి అందరిలా డోరులో నుంచి కాకుండా... బస్సు బయట నుంచే వెనుక టైరు మీద అడుగేసి... పైకి ఎక్కి కిటికీ అద్దాల గుండా లోపలికి దిగేసి... సీట్లు దక్కించుకుంటున్నాడు దొడ్డిదారిన.

ఆ తరువాత మెల్లగా లగేజీని కూడా లోనికి లాక్కున్నాడు, బయటే ఉన్న స్నేహితుడి సహాయంతో...



అలా వాళ్ళు ఇద్దరూ కిటికీ ప్రక్క సీటు దక్కించుకున్నారు.

ఎక్కాల్సిన వాళ్ళు ఎక్కేసారు.

డ్రైవరూ, కండక్టరూ డిపో మేనేజరు రూము లోకి వెళ్లి రిపోర్టు వచ్చేసరికి...బస్సు పూర్తిగా నిండి పోయి కిక్కిరిసిపోయింది కదలడానికి లేనట్లుగా.

అంతమంది జనాల్ని చూసేసరికి కంగారు పట్టుకుంది డ్రైవరు ఏకదంతానికి.

అందర్నీ ఉద్దేశించి అన్నాడు బస్సు బయటే నిలబడి పెద్ద గొంతుకతో...

"అయ్యలారా! అమ్మలారా! మనం వెళ్ళే రూటు అసలే అటవీ ప్రాంతం... రోడ్లన్నీ గుంతలమయం... అవీ అడుగు లోతు గుంతలు. ఈ మధ్య పడ్డ వర్షాలకు బాగా శిధిలం అయిపోయి కంకర తేలిపోయింది కూడా. ఇంతమంది ఎక్కిన బస్సును నడపడం అంటే కత్తి మీద సామే నాకు. పైగా... బస్సుకి 'డోరు' కూడా లేదు. కాబట్టి, దూర ప్రయాణం వాళ్ళు ఉండి, దగ్గర ప్రాంతాల వాళ్ళు, దిగి పోండి. అరగంటలో, మరో బస్సు వస్తుంది." అంటూ చెప్పాడు.

అతను అలా కంచుకంఠంతో ఎలుగెత్తి చాటినా...

సీట్లలో కూర్చున్న వాళ్ళ మాట ఎలా ఉన్నా,

నిలబడ్డ వాళ్లైనా కించిత్తు కదలలేదు.

ఇప్పుడు బస్సు వదులుకుంటే... మళ్ళీ ఎప్పటికో కదా! అన్నట్లు, తమను కాదన్నట్లే నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు.

మామూలుగా అయితే, అరగంట ప్రయాణమే అయినా... జనాలతో ఇప్పుడు గంట పట్టేస్తుంది.

ఒకళ్ళిద్దరు ఆడవాళ్ళు మాత్రం– "అర్జంటు పని ఉంది బాబూ! లేకపోతే ఎందుకు ఎక్కుతాం. అందునా నిలబడి!" అంటూ పలికారు.

మళ్ళీ ఎలుగెత్తాడు ఏకదంతం–

"ఇంతమంది ఎక్కితే 'డోరు' లేని బస్సును ఎలా నడపాలి? ఎవరికైనా జరగరానిది జరిగితే... దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ముందుగా పట్టుకునేది డ్రైవరునే. కాబట్టి, కొంతమంది అయినా దిగితే తప్ప, నేను బస్సు నడపను!" అంటూ భీష్మించుకున్నాడు.

అయినా, ప్రయోజనం లేకపోయింది.


"పొలం కాడ పనులున్నాయి సారూ!" అంటూ మరింత వెనక్కి సర్దుకుని నిలబడ్డాడు గళ్ళ చొక్కా అతను.

ప్రక్కనున్న వాళ్ళు–"అవును... అవును!!" అన్నారే తప్ప...

ఎవ్వరూ బస్సు దిగే ప్రయత్నం చెయ్యలేదు.

అదే ప్లాట్‌ఫారం పై మరో రూటు బస్సు రావడానికి సిద్దంగా ఉంటే...

ఇక అక్కడ నుంచి బస్సు కదిలించక




తప్పలేదు ఏకదంతానికి.

అలా బస్సు కదిలినందుకు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎలాగోలా తమ ప్రయాణం మొదలైనందుకు.

✦✦✦

అయితే... కాస్సేపటికి రూటు మారి వెళుతున్న బస్సును చూసి అందరూ కంగారు పడ్డారు.

"అదేమిటీ? బస్టాండు నుంచి ఎడమ వైపు కదా తిరగాలి... అలా కాదని ఇలా ఊరిలోకి పోతుందేమిటీ? " అనుకుంటూ తర్జన భర్జన పడ్డారు.

డ్రైవరును అడిగే, ధైర్యం లేక... కండక్టరును అడుగుదామంటే, అతను టిక్కెట్లు కొట్టే పనిలో తల పక్కకి తిప్పలేనట్లు కనిపించాడు.

ఈలోపు ఏకనాథం బస్సును ఏకంగా పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లాడు.

అక్కడ ఆపి నేరుగా స్టేషనులోకి వెళ్ళాడు.

విషయం అంతా చెప్పాడు–షరా మాములే అన్నట్లు.


జరుగుతుంది ఏంటో తెలీక బస్సులో జనాలు కకావికలం అయిపోతున్నారు.

"ఇలాగైతే, ఎలాగయ్యా! రెండు రోజులు క్రిందటే, వచ్చావు. సమస్య పరిష్కారం చేసి పంపించాం. మళ్ళీ వచ్చావు. అస్తమానం అదే సీన్ రిపీట్ అయితే ఎలా? రోజూ స్టేషన్కు వచ్చి ప్రయాణికులను క్రిందకు దింపమంటే ఎలా?... మీరే బస్టాండ్లో పరిమితంగా ఎక్కించుకోవాలి! " అంటూ గట్టిగానే క్లాస్ పీకాడు స్టేషను హౌస్ ఆఫీసరు జంబుకేశ్వరరావు.

"నా ప్రయత్నం నేను చేసాను సార్! నా వల్ల కాలేదు. నూట ఇరవై మంది వరకూ ఉన్నారు. ఎవ్వరూ దిగడం లేదు... మీరే సమస్యను పరిష్కరించాలి!" అంటూ చేతులెత్తేసాడు. చివరికి స్టేషను హౌస్ ఆఫీసరు బస్సు దగ్గరకు వచ్చి...

ప్రయాణికులకు విషయం అర్థం అయ్యేలా మళ్ళీ చెప్పి– "మీ బస్సు డ్రైవరు చెప్పిన మాట వింటే, మీకు ఈ టైము వేస్టు తప్పేది కదా! దగ్గర ఊళ్ళ వాళ్ళు దిగిపోండి. తరువాత బస్సులో వెళ్ళవచ్చు" అనేసరికి...

డోరు దగ్గర ఉన్న కొంతమంది గబగబా



దిగిపోయారు. పొలంలో పనులున్నాయన్న గళ్ళ చొక్కా అతనితో సహా.

అలాంటి వాళ్ళలో అనిత, సుందరమ్మ, లోవలక్ష్మి, సరస్వతీ కూడా ఉన్నారు.

వాళ్ళని చూసి– "అయ్యో!... మీరు దిగి పోయారేంటే సుందరక్కా! నేనూ ఇక్కడే ఉన్నా!" అంటూ గట్టిగా అరిచి చెప్పింది వాళ్లతో పాటే బస్సు ఎక్కి సీటు సంపాదించుకున్న గంగానమ్మ.

ఆమే ఆ టీముకి లీడరు.

"మేమెక్కడ దిగినం! వెనకాల వాళ్ళు తోసేస్తేనే..." చెప్పింది... లోవలక్ష్మి చేతిలోఉన్న సంచిని పట్టుకుని మళ్ళీ ఎక్కే ప్రయత్నం చేస్తూ...

ఆమె వైపు గుడ్డురిమి చూసాడు జంబుకేశ్వరరావు.

అక్కడే నిలబడి పోయింది ఆమె. అలాగే, ఆమె తోటివాళ్ళూ.

"అయ్యో! సారూ, గుడికి పోయి స్వామిని దర్శించుకుని... సాయంత్రానికల్లా ఇంటికి చేరుకోవాలని అనుకున్నాం.. మా పది మంది మీను. మాలో కొంతమందిని దించేస్తే... ఎలా? వాళ్ళనీ ఎక్కనివ్వండి!" అంటూ అందరి తరఫునా బ్రతిమాలింది గంగానమ్మ.

"కుదరదమ్మా! మోటారు వాహనాల చట్టం ప్రకారం బస్సులో 'డెబ్బై'మందికి మించి ఉండ కూడదు. ఇంకా చాలామంది దిగాలి. లేకపోతే, బస్సు నడవదు!" అనడంతో...




బిక్కమొహం వేసింది గంగానమ్మ దొరికిన సీటుని వదిలేక.

మళ్ళీ జంబుకేశ్వరరావు అదిలింపుతో...

కొంతమంది దిగిపోయారు చేసేదిలేక!

ఆఫీసరు ఆదేశాల మీద బస్సు ఎక్కిన కానిస్టేబుల్, టిక్కెట్టు లేని మగవాళ్ళను దింప సాగాడు.

అప్పటి వరకూ భయం భయంగా కూర్చున్న వీరేశం, అతని స్నేహితుడూ టిక్కెట్లు చేతిలో పడడంతో– 'హమ్మయ్యా!' అనుకుంటూ...

పడిన కష్టానికి ఫలితం దక్కిందనుకుంటూ మరింతగా సర్దుకుని కూర్చున్నారు.

దిగేవాళ్ళు దిగిపోగా, బస్సు తేలిక పడింది.

గంగానమ్మ జట్టులో, క్రిందికి దిగి పోయిన ఆ నలుగురి ఆడవాళ్ళూ అక్కడే నిలబడి, బిక్కు బిక్కుమంటూ... పెద్ద పెద్ద కళ్ళతో దీనంగా చూస్తూ ఉండడంతో– "సరే! మీరు ఎక్కండి... గుడికి వెళతాం అంటున్నారుగా. ఆడవాళ్ళని కష్ట పెట్టలేం!" అంటూ ఎక్కించాడు జంబుకేశ్వరరావు.

బ్రతుకు జీవుడా! అంటూ తేట పడ్డ ముఖాలతో ఎక్కిపోయారు వాళ్ళు.


వాళ్ళ కళ్ళలో ఆనందానికి సంతోషపడ్డాడు జంబుకేశ్వరరావు. కృతజ్ఞతగా దండాలు పెట్టింది గంగానమ్మ.

"దేవా! నువ్వు ఉన్నావు!" అంటూ ఈరన్న స్వామికి అక్కడ నుండే మొక్కుకున్నారు వాళ్ళు లేకపోతే, దిగిన వాళ్ళని అనుమతించకపోతే, అందరూ దిగిపోవలసి వచ్చేది.

చివరికి... కదిలే బస్సు వంక జాలి నిండిన కళ్ళతో నిరాశగా చూస్తూ...

"ఈళ్ల జిమ్మడిపోనూ... అందరూ కలిసి మమ్మల్ని దింపేశారు!" అంటూ మెటికలు విరిచింది భర్తతో పాటు బస్సు దిగిపోయిన కోమల.

దిగిపోయిన వారంతా అలాగే, పళ్ళు కొరుక్కుంటూ... శాపనార్థాలు పెట్టుకుంటూ... వెనక్కి తిరిగి బస్టాండ్ వైపు అడుగులేస్తుంటే... గమ్యం వైపుకు కదిలింది బస్సు విజయ గర్వంతో.



# పదానందం-29

కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | |
| | | 5 | | | | | |
| | | | | 6 | 7 | | 8 |
| 9 | 10 | | | | | | |
| | | | 11 | | | | |
| 12 | | | | | | | |
| | | | | 13 | | 14 | |
| 15 | | | | | | | |

**ఆధారాలు:**

**అడ్డం:**

**1.** తింటే గారెలు తినాలి... వింటే దీనిని వినాలట (3)
**3.** దర్పం, భేషజం (4)
**5.** వృథా ఖర్చు (3)
**6.** అటునుంచి ఏమిచేయాలో తెలియని పరిస్థితి (4)
**9.** చాటింపు (3)
**11.** పోకిరీలు (5)
**12.** దౌత్యం (4)
**13.** తానుగా భర్తను వరించుట (4)
**15.** కేరళ రాజధానిని గుర్తుకుతెచ్చే ఒక తెలుగుపట్టణం (5)

**నిలువు**

**1.** ఒక తెలుగునెల (4)
**2.** చెడ్డపని చెదరిపోయింది (4)
**3.** తపన, తహతహలాంటిది (3)
**4.** ఒక తెలుగుమహాకవి ఇంటిపేరు (3)
**7.** సంబంధం లేకుండా రెండుమూడు సంఘటనలు ఒకేసారి జరగడం (5)
**8.** పెళ్ళాం (3)
**10.** ఎటూ తేల్చుకోలేని పరిస్థితి (5)
**11.** తుదిలేని మొదలు (2)
**13.** గొంతు (2)
**14.** నమ్మకాన్ని....చేయడం అని నానుడి (2)

సమాధానం వచ్చే సంచికలో!

## గత సంచిక సమాధానం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 అ | డ్డం | | 2 గో | | 3 ప | ల్ల | 4 వి |
| రి | | 5 ఎ | బ్బె | ట్టు | | | మా |
| 6 సె | 7 ల్లా | | మ్మ | | 8 సం | 9 తా | నం |
| | 10 ము | 11 గ్గు | లు | | | మ | |
| 12 క్షో | | భ్యం | | 13 ని | వ్వె | ర | |
| ర | | 14 స | ర | దా | | | 15 గా |
| 16 డా | 17 ర | వి | | 18 న | డ | 19 వ | డి |
| | ట్టు | | 20 కు | మే | | ల్లె | |

ఇంటిల్లిపాదిని అలరిస్తున్న
ఏకైక తెలుగు హాస్యమాస పత్రిక
హాస్యానందం
చందాదారులుగా చేరండి!
నవ్వే లక్షణం మీ సొంతం చేసుకోండి!!

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# అక్షజ్ఞ పబ్లికేషన్స్






ప్రచురణలు అభిరుచికి దర్పణాలు

రమణ గారి రచనలు


బాపు గారి బొమ్మలతో















AKSHAGNA
PUBLICATIONS




ముళ్ళపూడి వెంకట రమణ గారి
పుస్తకాలు ఏడూ విడిగా
కొనుక్కుంటే..1475/- అవుద్ది!
ఓల్ మొత్తం ఒకేసారి కొంటే..
175/- కన్సెసను ఉండుద్ది !
అంటే 1300 /-
పోస్టల్ చార్జీలు తప్పవండోయ్



ఇంకొన్ని ప్రచురణలు...

ముళ్లపూడి శ్రీదేవి: రమణీయ శ్రీ భాగవతం.
బ్నిం: బాపుగారితో నేను, మిస్సస్ అండర్‌స్టాండింగ్, మరపురాని మాణిక్యాలు.
తనికెళ్ల భరణి: శివ చిలుకలు, భరణీయం. ఎమ్వీయల్: ముత్యాలముగ్గు, అధిక ప్రసంగం
చేంబోలు శ్రీరామ శాస్త్రి: సిరివెన్నెల తొలిగురువు, మనిషికి మరమ్మత్తు.

Scan the code for Akshagna Books


## Akshagna Publications

Phone: 8712729057, 8341450673, Email: akshagna.kruti@gmail.com
మా చిరునామ :12-11-1364, Parasara Apartments, 2nd Floor, Bouddha Nagar, Warasiguda,
Secunderabad 500061

Hasyanandam February-2026 RNI No. APTEL 08387/01/1/2003-TC




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548